RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 205 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 27, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

### బాబా రాందేవ్ మహిళల పట్ల
## వివాదాస్పద వ్యాఖ్యలు

- సర్వత్రా నిరసనలు వ్యక్తంచేస్తున్న మహిళలు

**ముంబై,నవంబర్26(ప్రజామంటలు):** మహిళల వస్త్రధారణపై ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దుస్తులు ధరించక పోయినా మహిళలు అందంగానే ఉంటారంటూ రామ్‌దేవ్ బాబా చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా... 2లో



# దేశానికి స్ఫూర్తి రాజ్యాంగమే...

- మన రాజ్యాంగమే మనకు రక్ష
- ప్రపంచం యావత్తూ భారత్ వైపు చూస్తోంది
- రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ
- కోర్టులే పౌరుల్ని చేరుకునేలా మార్పు రావాలి: సీజేఐ

**న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు):** యావత్ ప్రపంచం ప్రస్తుతం భారతదేశాన్ని ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ , అంతర్జాతీయ ప్రతిష్టల మధ్య ఆశతో చూస్తోందని ప్రధాన మంత్రి మోడీ గుర్తు చేశారు. ఈ విజయానికి మన రాజ్యాంగం కారణమన్నారు. ఆధునిక కాలంలో, రాజ్యాంగం దేశం అన్ని సాంస్కృతిక , నైతిక భావోద్వేగాలను స్వీకరించిందని అన్నారు. అమృత్‌కాల్‌ను 'కర్తవ్య కాల'గా పేర్కొంటూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్‌కాల్‌లో, రాబోయే 25 ఏళ్ల అభివృద్ధి కోసం మనం ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న తరుణంలో కర్తవ్యం అనే మంత్రాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం భారత అత్యున్నత న్యాయస్థానంలో రాజ్యాంగ దినోత్సవ




వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. 2015 నుండి- 1949లో రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో

## అందరం కలిసి రాజ్యంగ ప్రతిష్ఠను పెంచుదాం...

- భారత రాజ్యాంగానికి బద్ధుడనై పనిచేస్తున్నా
- రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడలేం
- పలు అంశాలపై ట్విట్టర్‌లో షేర్ చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. పలు కీలక అంశాల గురించి ట్విట్టర్‌లో షేర్ చేశారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్న నాటినుంచి.. ప్రధానమంత్రి అయ్యే వరకు తాను భారత రాజ్యాంగ స్ఫూర్తితో అనుసరించిన పలు కీలక అంశాల గురించి ప్రస్తావించారు. భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కష్టం.. అని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించారు. 2021 రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రసంగించిన ప్రధాని మోడీ.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని..



అదే ఫైనల్ అంటూ పేర్కొనడం.. భారత రాజ్యాంగం పట్ల ఆయనకున్న మేథో శక్తి, విశ్వాసాన్ని తెలియజేస్తుంది. ఈ రోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా

మిగతా... 2లో

## ప్రజల వద్దకే కోర్టులు వెళ్లాలి
### రాజ్యాంగ దినోత్సవంలో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు):** ప్రజలకు న్యాయం అందాలని, ప్రజల వద్దకే కోర్టులు వెళ్లాలని, న్యాయం కోసం కోర్టుల చుట్టూ ప్రజలు తిరిగేలా చేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయ వ్యవస్థలో సాంకేతిక విప్లవం వచ్చిందని, సాంకేతిక మౌళికసదుపాయాల్ని ధ్వంసం చేయరాదు అని, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సీజేఐ అన్నారు. దేశంలో భిన్నత్వం ఎక్కువే అని, ఇలాంటి దేశంలో సవాళ్లు కూడా ఎక్కువే ఉంటాయని, న్యాయం అందరికీ అందేలా న్యాయవ్యవస్థ చూడాలని అన్నారు. భారతీయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక అంశాలను ప్రవేశపెట్టారని సీజేఐ తెలిపారు.

సుప్రీంకోర్టు ఢిల్లీలోని తిలక్‌మార్గ్‌లోనే ఉన్నా.. ఈ దేశానికి అదే అత్యున్న న్యాయస్థానం అన్నారు.



వర్చువల్ విధానం వల్ల.. లాయర్లు తమ తమ స్వంత ప్రదేశాల నుంచే కేసుల్ని వాదించే అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. కేసుల లిస్టింగ్ విషయంలో టెక్నాలజీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు.




### అనేక దేశాలకు ఆదర్శం
## మన రాజ్యాంగం

- ఆర్టికల్ 3తోనే తెలంగాణ కల సాకారమైంది
- రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ తమిళసై

**హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు):** రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 తోనే తెలంగాణ కల సాకారమైందని గవర్నర్ తమిళిసై అన్నారు. ఇతర దేశాలకు మన రాజ్యాంగం స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు.

మిగతా... 2లో



### పీఎస్ఎల్వీ సీ 54 రాకెట్ ప్రయోగం
## విజయవంతం

- ఇస్రో చరిత్రలో మరో విజయం నమోదు
- ప్రయోగం సక్సెస్‌తో శాస్త్రవేత్తల్లో ఆనందోత్సాహాలు

**బెంగళూరు, నవంబర్26(ప్రజామంటలు):** ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ సీ 54 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన ఈ రాకెట్ ద్వారా 9 ఉప గ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. భూమికి 720 కిలోమీటర్ల ఎత్తులో సన్ సింక్రోనస్ ఆర్బిట్‌లోకి వాటిని పంపారు. 960 కేజీల ఓషన్ శాట్-6తో పాటు మరో 8 నానో శాటిలైట్లు ఇందులో ఉన్నాయి. భూటాన్‌కు చెందిన ఓ శాటిలైట్ 'భూటాన్ శాట్' కూడా ఇందులో ఉంది. శుక్రవారం ఉదయం 10:26 గంటలకు ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు ఛైర్మన్

మిగతా... 2లో

### 20 రోజులు.. 222 కిలోమీటర్లు
## ఐదో విడత పాదయాత్ర



- అధికారమే లక్ష్యంగా బిజెపి ప్రణాళిక
- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం ర్యాలీ
- 28నుంచి బండి ప్రజాసంగ్రామ యాత్ర

**హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు):** రానున్న 2023 ఎన్నికలే టార్గెట్‌గా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. ఇందులో భాగంగానే గ్రామీణా ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయటంపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో బీజేపీ భరోసా యాత్ర నిర్వహించనుంది. నేటినుంచి భరోసా యాత్రపేరుతో నేతలంతా నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. జిల్లాల్లో బీజేపీ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇవాళ్టి నుంచి వచ్చే నెల 14 వరకు నేతలు.. ప్రజా గోస.. బీజేపీ భరోసా యాత్ర నిర్వహించనున్నారు. ఇప్పటికే కొన్ని రూరల్ ప్రాంతాల్లో భరోసా యాత్రలో చేపట్టిన బీజేపీ ఇప్పుడు మిగిలిన ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు చేపట్టనుంది. ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15 రోజుల పాటు 2 వందల బైక్ లతో ర్యాలీలు చేసేలా నేతలు ప్లాన్ చేశారు. యాత్రలో భాగంగా బీజేపీ నేతలు గ్రామాల్లోని సమస్యలపై ప్రజలను కలువనున్నారు. ప్రతి గ్రామంలో కార్నర్ మీటింగ్ లు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదనే

మిగతా... 2లో

### నియంతలకు పట్టిన గతే
## కెసిఆర్‌కు పడుతుంది

- తెలంగాణకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ గద్దర్

**హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు):** చరిత్రలో నియంతలకు ఏ గతి పట్టిందో సిఎం కేసీఆర్‌కు కూడా అదే గతి పడుతుందని ప్రజాగాయకుడు గద్దర్ హెచ్చరించారు. నియంతల జీవితాలు ఏమయ్యాయో కెసిఆర్ గుర్తిస్తే మంచిదని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణుద్యమ సమయంలో ఇచ్చిన హామీలు విస్మరించిన కెసిఆర్ తన సొంత నిర్ణయాలతో ప్రజలను

మిగతా... 2లో



## ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్..

- కెసిఆర్ జిల్లాల పర్యటనకు రోడ్‌మ్యాప్
- డిసెంబర్ మొదటి వారంలో పలు జిల్లాల్లో కార్యక్రమాలు
- ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పర్యటనలకు ప్లాన్

**హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు):** రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో సీఎం కేసీఆర్.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే జిల్లాల పర్యటనకు ప్లాన్ చేస్తున్నారు. డిసెంబర్ నుంచి ఉమ్మడి జిల్లాల వారీగా పర్యటనలు చేయాలని నిర్ణయించారు. ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు మరోవైపు బహిరంగ సభలతో ఎన్నికల వాతావరణం తలపించేలా పర్యటనలు చెయ్యబోతు




న్నట్టు తెలుస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో మహబూబ్‌నగర్, జగిత్యాలలో రెండు బహిరంగ సభల్లో

మిగతా... 2లో

## ప్రజానాడి




### సమ సమాజాభివృద్ధే
## మన రాజ్యాంగ లక్ష్యం

- మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్.

**భువనగిరి, నవంబర్ 26(ప్రజా మంటలు):** రాజ్యాంగ దినోత్సవ వేడుకల సమావేశంలో ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది, మాజీ మంత్రి, తెలంగాణ ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ జి. రాజేశం గౌడ్ పాల్గని, సామాన్యులకు, అట్టడుగు వర్గాల వారికి సామాజిక న్యాయం అందించాలనే లక్ష్యంతో మన దేశ రాజ్యాంగాన్ని ప్రపంచానికే దిక్సూచిగా రాజ్యాంగ నిర్మాతలు రచించారని, దాని స్ఫూర్తితో న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు సమాజా వికాశానికి కఅషి చేయాలని అన్నారు. యాదాద్రి - భువనగిరి జిల్లా కోర్ట్ ప్రాంగణంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బుల కేశవ రెడ్డి మరియు




గవ్నమెంట్ జిల్లా ప్లీడరు నాగారం అంజయ్యల అధ్యక్షతన ఎంతో ఘనంగా జరిగాయి..
ఈ కార్యక్రమంలో పాల్గన్న వక్తలు

మిగతా... 2లో

### ఏకకాలంలో 44 ఆస్పత్రుల్లో
## 56 టిఫా స్కానింగ్ మిషన్లు

- హైదరాబాద్ నుంచి ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు):** సర్కారు దావాఖానల్లో గర్భిణుల సౌకర్యార్థం కొత్తగా ఏర్పాటు చేసిన టిఫా స్కానింగ్ మిషన్లను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 44 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన 56 టిఫా స్కానింగ్ యంత్రాలను పేట్ల బురుజు ఆసుపత్రి నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిఫా స్కానింగ్ మిషన్లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 100 మందిలో ఏడుశాతం శిశువుల్లో లోపాలుం టాయని, వాటిని టీఫా స్కాన్స్‌తోనే గుర్తించడం సాధ్యమన్నారు. పేట్ల బురుజు ఆసుపత్రిలోనే కేసీఆర్ కిట్ పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, రాష్ట్రంలో 99.2శాతం ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు జరిగాయన్నారు. ఇదిలా




ఉండగా.. రాష్ట్రంలో మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నది. ఇందులో భాగంగానే రూ.20 కోట్ల వ్యయంతో 44 ప్రభుత్వ హాస్పిటళ్లలో 56 అత్యాధునిక టిఫా స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేసింది. వీటితో సాయంతో నెలకు 20వేల మంది గర్భిణులకు స్కానింగ్ చేసే వెసులుబాటు వీలు కలుగనున్నది. ప్రైవేటు దవాఖానాల్లో రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ఖర్చుయ్యే ఈ స్కానింగ్‌ను ప్రభుత్వ దవాఖానాల్లో ఉచితంగానే చేయనున్నారు.

మిగతా... 2లో

## బాబా రాందేవ్ మహిళల పట్ల
# వివాదాస్పద వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)
మహారాష్ట్రలోని థానే నగరంలో పతంజలి యోగా పీఠ్, ముంబయి మహిళా పతంజలి యోగా సమితి సంయుక్తంగా శుక్రవారం యోగా సైన్స్ క్యాంపును నిర్వహించాయి. ఈ క్యాంపుకు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ భార్య అమృతా ఫడణవీస్, సిఎం ఏక్‌నాథ్ శిందే కుమారుడు, ఎంపి శ్రీకాంత్ శిందే, పలువురు మహిళలు హాజరయ్యారు. అయితే, మహిళలకు ఏర్పాటు చేసిన యోగా శిక్షణా
కార్యక్రమం ముగిసిన వెంటనే వారికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు వివిధ రకాల వస్త్రాలు ధరించి పాల్గొన్నారు. తాము తెచ్చుకున్న చీరలు ధరించడానికి కూడా సమయం చాలకపోవడంతో వివిధ డ్రెస్సుల్లో హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రామ్‌దేవ్ బాబా మాట్లాడుతూ మహిళలు చీరల్లో బాగుంటారు. సల్వార్ సూట్స్‌లోనూ బాగుంటారు. నా కంటికైతే వారేం ధరించకపోయినా అందంగానే ఉంటారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలపై మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా రామ్‌దేవ్ బాబా తన అసలు మనస్తత్వం బయట పెట్టారంటూ విమర్శించారు. మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలతో వారిని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు.

## అనేక దేశాలకు ఆదర్శం
# మన రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)
రాజ్ భవన్ లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా మాట్లాడిన గవర్నర్ తమిళిసై మన దేశంలో రాజ్యాంగమే సుప్రీం అని వివరించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను పొందుతూ.. కాపాడుకుంటూ.. విధులను పాటించాలని గవర్నర్ తమిళిసై కోరారు. ఇదిలావుంటే రాష్ట్ర సర్కార్ తీరుపై గవర్నర్ తమిళిసై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఓ నేషనల్ టీవీ చానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆమె మాట్లాడారు. నేను హాజరవుతున్న అధికారిక కార్యక్రమాలకు కూడా సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావడం లేదు. తాను గవర్నర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ ఇదే పరిస్థితి నెలకొంది‘ అని అన్నారు. మహిళా గవర్నర్ అని తనపై వివక్ష చూపిస్తున్నారని, రాజ్ భవన్ ను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్ భవన్ కు, గవర్నర్ హోదాకు మర్యాద ఇవ్వడం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగానే నాపై విమర్శలు చేస్తున్నారు. ప్రొటోకాల్ పాటించడం లేదు. జిల్లాలకు వెళ్తే కలెక్టర్, ఎస్పీ రావడం లేదు. యూనివర్సిటీ కాన్వొకేషన్ కు వెళ్తే మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకావడం లేదు. గురువారం పాలమూరు యూనివర్సిటీ కాన్వొకేషన్ కు వెళ్తే, అక్కడికి మంత్రులు, ఎమ్మెల్యేలు రాలేదు. అసెంబ్లీలో గవర్నర్ స్పీచ్ అవసరం లేదంటూ తీర్మానం చేశారు. ఇదేం వివక్ష? ఇదేం మర్యాద దీనికి రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారనే డౌట్ ఉందన్నారు. ‘మా అమ్మ చనిపోతే రాష్ట్రపతి, ప్రధాని ఫోన్ చేసి పరామర్శించారు. కానీ సీఎం మాత్రం పరామర్శించలేదని గవర్నర్ మరోమారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని రాష్ట్రానికి వస్తే సీఎం ఎందుకు రిసీవ్ చేసుకోలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15న రాజ్ భవన్ లో జరిగిన ఎట్ హోమ్ కార్యక్రమానికి సీఎం వస్తారని సమాచారం ఇచ్చారు. సీఎం కోసం నేను, హైకోర్టు చీఫ్ జస్టిస్ వెయిట్ చేశాం. కానీ సీఎం రాలేదు. రావడం లేదని కూడా సమాచారం ఇవ్వలేదు. అసలు రాజ్ భవన్ కు సీఎం ఎందుకు రావడం లేదని ఆమె ప్రశ్నించారు.

# ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్..

(మొదటి పేజీ తరువాయి)
అసెంబ్లీ సెషన్స్ ముగిసిన తర్వాత మహబూబాబాద్‌లో మరో బహిరంగ సభ నిర్వహించేలా టీఆర్ఎస్ రోడ్ మ్యాప్ సిద్ధమయింది. డిసెంబర్ 4న ఉమ్మడి పాలమూరులో కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొంటారు. ఇప్పటికే మహబూబ్ నగర్ జిల్లా నాయకత్వం ఈ సభ పనుల్లో ఉన్నారు. ఇక డిసెంబర్ 7న జగిత్యాల జిల్లాలో దాదాపు 2 లక్షల మందితో బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభకు సంబంధించిన బాధ్యతలను ఎమ్మెల్సీ కవితకు అప్పగించినట్టు తెలుస్తోంది. పోడు భూముల సమస్యతో పాటు గిరిజన బంధు పథకానికి సంబంధించి కీలక ప్రకటన చేసేందుకు కేసీఆర్ ఈ బహిరంగ సభను ఉపయోగించుకునే అవకాశం ఉందని సమాచారం. అలాగే పలు జిల్లాల్లో డబుల్ ఇళ్లు, ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నారు.

## రాహుల్ జోడో
# యాత్రలో అపశృతి

### కిందపడిపోయిన దిగ్విజయ్ సింగ్

### రోడ్లు అధ్వాన్నం కాంగ్రెస్,బిజెపిలు పరస్పర విమర్శలు

**భోపాల్,నవంబర్26(ప్రజామంటలు):** భారత్ జోడో యాత్రలో అపశృతి చోటుచేసుకుంది. యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కిందపడిపోయారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో కొనసాగుతోంది. టీ బ్రేక్ టైమ్‌లో రోడ్డు పక్కన ఉన్న రెస్టారెంట్ వైపు వెళ్తుండగా జరిగిన స్వల్ప తోపులాటలో దిగ్విజయ్ సింగ్ కింద పడిపోయారు. వెంటనే అక్కడున్న కార్యకర్తలు ఆయనను పైకి లేపారు. ఈ ఘటన రాష్ట్ర రహదారుల పరిస్థితిపై కాంగ్రెస్ ,



బీజేపీ మధ్య వాగ్యుద్ధానికి దారి తీసింది. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా మండిపడ్డారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దిగ్విజయ సింగ్ ఇప్పటివరకు నాలుగుసార్లు కింద పడిపోయారని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మీడియా ఇన్‌ఛార్జ్ జైరాంరమేష్ అన్నారు. అయితే దీనిపైన బీజేపీ లీడర్ నరేంద్ర సలుజా ట్వీట్ చేస్తూ... రోడ్ల పరిస్థితి కంటే కాంగ్రెస్ కార్యకర్తలు నెట్టివేయడం వల్లే దిగ్విజయ్ సింగ్ పడిపోయారని వ్యాఖ్యానించారు.




# సమ సమాజాభివృద్ధే మన రాజ్యాంగ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులు డా! బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోని ఇతర దేశాల రాజ్యాంగాలను చదివి, వాటిని క్రోడీకరించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించారని, అలాగే మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని, ఇది మహోన్నతమైన రాజ్యాంగ అని, ఆ రాజ్యాంగం ప్రకారం మన దేశంలో ప్రజాస్వామ్యం ఫరుడ విల్లుతుందని, ప్రపంచంలోని ఇతర దేశ ప్రభుత్వాలు కుప్ప కూలినా, మన రాజ్యాంగం ఫలితంగానే మన దేశ ప్రజాస్వామ్యం ఎంతో గొప్పగా మనగ గలుగు తుందనీ, అది అంబేద్కర్ గారి కఅషి ఫలితంగానే నేడు ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరి పాలన చేస్తున్నాయని పేర్కొన్నారు. భారత ప్రతి పౌరుడు రాజ్యాంగం యొక్క ఉదాత్తమైన లక్ష్యాలు మరియు ఆశయాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి లక్ష్యాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా విశ్రాంత జిల్లా న్యాయమూర్తి నిమ్మ నారాయణ , గౌరవ అతిథులుగా యాదాద్రి - భువనగిరి జిల్లా మరియు సెషన్స్ జడ్జి భాల భాస్కర్ రావు, మొదటి అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి శ్రీమతి మారుతి దేవి, భువనగిరి ఆర్. డి ఓ. భూపాల్ రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కవిత, భువనగిరి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ రెడ్డి మరియు హైకోర్టు న్యాయవాది రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.

## పీఎస్ఎల్వీ సీ 54 రాకెట్ ప్రయోగం
# విజయవంతం



(మొదటి పేజీ తరువాయి)
అర్ముగం రాజరాజన్ కౌంట్ డౌన్ ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రమే రాకెట్ లోని నాల్గో దశలో ద్రవ ఇంధనం నింపే పక్రియ పూర్తి చేశారు. ఆ తర్వాత అన్ని పరీక్షలు నిర్వహించారు. రాత్రి 10 గంటల తర్వాత రాకెట్ రెండో దశకు అవసరమైన లిక్విడ్ ఫ్యూయెల్ నింపారు. దాదాపు 25గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం ఉదయం 11 :56 గంటలకు ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్‌ను నింగిలోకి పంపారు. ప్రయోగంలో భాగంగా ముందుగా ప్రధాన శాటిలైట్ ఓషియన్ శాట్?6ను 742 కిలోమీటర్ల ఎత్తులోని ఆర్బిట్1లోకి చేర్చింది. అనంతరం రాకెట్ కిందకు దిగుతూ 516 నుంచి 528 కిలోమీటర్ల మధ్య ఆర్బిట్2లో మిగతా ప్యాసింజర్ శాటిలైట్లను వేర్వేరుగా విడిచిపెట్టింది. ఇలా వేర్వేరు ఆర్బిట్లలోకి శాటిలైట్లను చేర్చడం కోసం రాకెట్ కు ప్రత్యేకంగా రెండు ఆర్బిట్ చేంజ్ థ్రస్టర్లను అమర్చారు. ఇది పీఎస్ఎల్వీ రాకెట్ కు 56వ మిషన్ కాగా, పీఎస్ఎల్వీ ఎక్స్ఎల్ వెర్షన్ లో 24వ ప్రయోగం. ఓషియన్ శాట్2 స్థానంలో సేవలు అందించేందుకు ఓషియన్ శాట్6 శాటిలైట్‌ను ఇస్రో పంపింది. ఇది సముద్రపు రంగు, గాలులు, ఇతర అంశాలకు సంబంధించిన డేటాను నిరంతరం అందించనుంది. మిగతా 8 ఉపగ్రహాల్లో 'ఇస్రో నానో శాటిలైట్ 2 ఫర్ భూటాన్ (ఐఎన్ఎస్2బీ)', బెంగళూరుకు చెందిన పిక్సెల్ ఇండియా స్టార్టప్ కంపెనీకి చెందిన 'ఆనంద్', హైదరాబాద్ కు చెందిన స్పేస్ స్టార్టప్ 'ధ్రువ స్పేస్'కు చెందిన రెండు 'థైబోల్ట్' నానో శాటిలైట్లు, అమెరికన్ కంపెనీ స్పేస్ ఫ్లైట్‌కు చెందిన నాలుగు 'ఆస్ట్రోక్యాస్ట్' నానో శాటిలైట్లను నింగిలోకి పంపారు. కాగా ప్రయోగం సక్సెస్ కావడంతో సతీష్ ధావన్ రీసెర్చ్ సెంటర్‌లో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. కాగా షార్ నుంచి ఇది 87వ ప్రయోగం. పీఎస్ఎల్‌వీ రాకెట్ సిరీస్‌లో 56వ ప్రయోగం. పీఎస్ఎల్‌వీ ఎక్సెల్ వెర్షన్‌లో 24వది కావడం విశేషం. అంతేకాదు.. ఈ ఏడాది ఇస్రో చేపట్టనున్న ఆఖరి ప్రయోగమిదే.

# దేశానికి స్ఫూర్తి రాజ్యాంగమే...

(మొదటి పేజీ తరువాయి)
వర్చువల్ జస్టిస్ క్లాక్‌తో సహా ఈ-కోర్ట్ ప్రాజెక్ట్ కింద ప్రధాన మంత్రి అనేక కొత్త కార్యక్రమాలను కూడా ప్రారంభించారు.మొబైల్ యాప్ 2.0, డిజిటల్ కోర్ట్ వెబ్‌సైట్‌లు వంటివి ఉన్నాయి.



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తన శుభాకాంక్షలను తెలియజేస్తూ, 1949లో ఈ రోజున స్వతంత్ర భారతదేశం కొత్త భవిష్యత్తుకు పునాది వేసుకున్నదని ప్రధాని గుర్తు చేసుకున్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ సంవత్సరంలో రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతను కూడా ప్రధాన మంత్రి గుర్తించారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ పరిషత్ సభ్యులందరికీ ఆయన ఈ సందర్భంగా నివాళులర్పించారు. అందరికీ న్యాయం అందించేందుకు న్యాయవ్యవస్థ చర్యలు చేపడుతోందన్నారు. ఆజాదీ కా అమృత్ కాల్ దేశం పట్ల కర్తవ్యం చెప్పాల్సిన సమయం. ప్రజలు లేదా సంస్థలు కావచ్చు, మన బాధ్యతలే మన మొదటి ప్రాధాన్యత అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. 'కర్తవ్య మార్గాన్ని' అనుసరించడం ద్వారా దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోగలదని ఆయన నొక్కి చెప్పారు. ఆజాదీ కా అమృత్ కాల్‌లో, ఇది దేశానికి అవసరం. ఈ రాజ్యాంగ దినోత్సవం ఈ దిశలో మన తీర్మానాలకు మరింత శక్తిని ఇస్తుందని ఆశిస్తున్నాను అంటూ ప్రధాన మంత్రి ముగించారు. భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై. చంద్రచూడ్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ , జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి ప్రొ. ఎస్ పి బాఘెల్. , భారత అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా , సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందరం కలిసి రాజ్యంగ ప్రతిష్ఠను పెంచుదాం...

(మొదటి పేజీ తరువాయి)
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. పలు కీలక అంశాల గురించి ట్విట్టర్‌లో షేర్ చేశారు. 1949లో రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా.. 2015 నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా కేంద్రం నిర్వహిస్తోంది. బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని 2015లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం.. ఈ రోజును రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. అంతకుముందు ఈ రోజును లా దేగా పాటించేవారు. అయితే, ప్రధాని మోడీ తాజాగా.. మోడీ ఆర్కైవ్ లో షేర్ చేసిన అంశాలు.. ఆయనకు భారత రాజ్యాంగంపై ఉన్న మక్కువ..దార్శనికతకు ఈ కార్యక్రమాలు అద్దంపడుతున్నాయి. భారత రాజ్యాంగం రచించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోడీ.. 1999లో చేతిరాతతో ఓ కీలక అంశాన్ని ప్రస్తావించారు. 'రాజ్యాంగానికి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. మన కర్తవ్యం లేదా మన హక్కులు దేశాన్ని ముందుకు నడిపించగలవా..? అనే దానిపై దేశవ్యాప్త చర్చ అవసరం. రాబోయే శతాబ్దంలో దేశ నిర్మాణం ఒక ప్రజా ఉద్యమంగా ఎలా మారుతుంది?‘ అనే అంశాలపై చేతితో స్వయంగా రాసిన పేజీలను ఆయన షేర్ చేశారు. ÷ాజ్యాంగం ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. 2010లో అప్పటి సిఎం మోడీ సంవిధాన్ గౌరవ్ యాత్రను నిర్వహించారు. గుజరాత్‌లోని సురేంద్రనగర్‌లో ఏనుగుపై ఉన్న రాజ్యాంగానికి సంబంధించిన భారీ ప్రతిరూపంతో కూడిన చారిత్రాత్మక ర్యాలీని ఆయన నిర్వహించారు. 2011లో అప్పటి గుజరాత్ సీఎం మోదీ 'భారత్ ను సంవిధాన్' భారత రాజ్యాంగానికి గుజరాతీ వెర్షన్‌ను విడుదల చేశారు. భారత రాజ్యాంగాన్ని స్థానిక భాషలో ప్రచురించడం వల్ల ప్రజలు దేశ చట్టాలను బాగా అర్థం చేసుకోవడంలో, దాని స్ఫూర్తిని తెలియజేయడంలో సహాయపడతాయని మోదీ విశ్వసించారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆమోదించినందుకు గౌరవసూచకంగా 2015 నుంచి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని పీఎం మోడీ నాయకత్వంలో ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ మేరకు కొత్త పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ కాన్‌స్టిట్యూషన్ హాల్ / గ్యాలరీలో భారత రాజ్యాంగానికి సంబంధించిన కీలక అంశాలను చిత్రాలను కూడా ప్రదర్శిస్తోంది. 2019లో రెండోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే ముందు ప్రధాని మోడీ.. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాజ్యాంగానికి నమస్కరించి బాధ్యతలు స్వీకరించారు.

## 20 రోజులు.. 222 కిలోమీటర్లు
# ఐదో విడత పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)
విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళనున్నారు. మరోవైపు 28న నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గం బైంసా నుంచి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఐదో విడత ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభించనున్నారు. మొత్తం 5 జిల్లాలు, 3 పార్లమెంట్ నియోజకవర్గాలు, 8 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా ఈ యాత్ర సాగనుంది. డిసెంబర్ 17న కరీంనగర్ నియోజకవర్గంలోని ÷ాఖీఖీ కళాశాల దగ్గర పాదయాత్ర ముగియనుంది. అక్కడే ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో సంజయ్ మాట్లాడనున్నారు. ఐదో విడత ప్రజాసంగ్రామ యాత్ర పోస్టర్‌ను పార్టీ స్టేట్ ఆఫీస్‌లో బీజేపీ నేతలు ఇప్పటికే విడుదల చేశారు. 20 రోజులు.. 222 కిలోమీటర్లు ఐదో విడత పాదయాత్ర జరుగుతుందన్నారు.

## నియంతలకు పట్టిన గతే
# కెసిఆర్‌కు పడుతుంది

(మొదటి పేజీ తరువాయి)
పీడనకు గురి చేస్తున్నారని అన్నారు. రాజకీయ నాయకులు ఆర్థికంగా ప్రజలకు లబ్ధి చేకూరేలా వాగ్దానాలు చేస్తారని, కానీ కేసీఆర్ మాత్రం రాజకీయ వాగ్దానాలతో ప్రజలను మోసపుచ్చారని అన్నారు. ప్రజల ఆలోచనలు కేసీఆర్ అర్థం చేసుకోవడం లేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న కెసిఆర్ ఎందుకు మార్చాలో కూడా చెప్పాలని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ దళితులకు అనేక వాగ్దానాలు చేశారని గుర్తుచేశారు.

దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ ఎందుకు ఆ మాటపై నిలబడలేదని ప్రశ్నించారు. మూడు ఎకరాల భూమి పక్కన పెట్టి దళితబంధు ఎందుకు తెచ్చాడో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్‌ను కేసీఆర్ తన జాతీయ ఎజెండాలో చేర్చాలని గద్దర్ పేర్కొన్నారు. తెలంగాణలో అనేక సమస్యలు తాండవిస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదన్నారు.





## మల్లన్నపేట "దొంగ మల్లన్న" జాతరకు సర్వం సిద్ధం

# గొల్ల కురుమల ఆరాధ్య దైవం

(రామ కిష్టయ్య సంగన భట్ల...)

**ధర్మపురి నవంబర్ 27 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో వెలసిన మహిమాన్విత మల్లన్న స్వామి దేవాలయం వార్షిక జాతర ఉత్సవాలకు వేదిక కానుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఉత్తరాన 62 కిలో మీటర్ల దూరంలో, ప్రస్తుత జగిత్యాల జిల్లా కేంద్రానికి తూర్పున 12 కిలోమీటర్ల దూరాన మల్లన్న పేటలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ఉంది. ఈ దేవుడు గొల్ల కురుమల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి.

శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించు కుంటే సకల బాధలు తొలగి, శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. దొంగమల్లన్న, షష్ఠి మల్లన్నగా ప్రతిసిద్ధి చెందిన స్వామివారి ఉత్సవాలకు దేవాలయంలో సకల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్వాంగ సుందర రూపు దాల్చింది. ప్రాచీన చారిత్రక నేపథ్యాన్ని సంతరించు కున్న మల్లిఖార్జునునికి మార్గశీర్ష మాసంలో నిర్వహించే దొంగ మల్లన్న దేవుని జాతర కార్యక్రమాలు ఏటా ఈ ఆలయంలో వైభవోపేతంగా జరుగుతాయి. ఆలయంలో ఏటా మార్గశిరమాస శుద్ధ పంచమి నాడు మల్లికార్జున స్వామి కళ్యాణం, దండి వారం, నాగవెల్లితో జాతర వైభవంగా ప్రారంభ మవుతుంది. మార్గశిర కఅష్ణ పక్ష త్రయోదశి చివరి రోజుతో షష్ఠి వారాల జాతర ముగింపు వేడుకలు జరుగుతాయి. దొంగమల్లన్న ఆలయం కళ్యాణి చాణుక్య కళారీతిలి దర్పణం పడుతున్నది. ఇది ఈ ప్రాంతంలో మరెక్కడా లేని విధంగా రెండు అంతస్తుల ఆలయం. పొలవాస. పాలకులు, కాకతీయ ప్రభువుల ఏలుబడిలో ఈ ప్రాంతం ఉండేదని, 15వ, 16వ శతాబ్దంలో స్థానిక వెలమ దొరల నిర్వహణలో, 18వ శతాబ్ద కాలం తర్వాత తమ్మిడిల నిర్వహణ లోనికి ఆలయం వెళ్ళినట్లు చెపుతారు. పొలవాస పాలకులచేత 11వ, లేదా 12వ శతాబ్దపు తొలి నాళ్ళలో నిర్మించబడి ఉంటుందని భావిస్తారు. అలాగే దశాబ్దాల క్రితం దొంగలు పాలాస పాలకులకు చెందిన కొన్ని ఆవులను అవహరించగా, దారిలో ఒకరు చూసి అవి రాజుకు చెందిన అవులు అని గుర్తించాడని, తాము దొరికి పోతామనే భయంతో దొంగలు మల్లికార్జునస్వామి విగ్రహం వద్దకు వెళ్ళి, తమను కాపాడితే స్వామివానికి గుడి కట్టిస్తామని మొక్కుకోగా, దయగల స్వామివారు అనుగ్రహించడంతో వారి మొక్కులు సఫలం అయినాయని, ఫలితంగా స్వామివారికి దొంగలు రాత్రికి రాత్రే గుడికట్టారని, అందుకే ఆలయానికి దొంగ మల్లన్నగా పేరు వచ్చిందని అర్చకులు చెపుతారు.

ఈ ఏడు ప్రధానంగా నవంబర్ 28న సోమవారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 29వ తేదీన మంగళ వారం మల్లన్న ప్రీతికరమైన దండివారం, డిసెంబర్ 1వ తేదీన గురువారం నాగపల్లి, ప్రత్యేకత (పెద్ద పట్నాలు), అగ్ని గుండాలు. ప్రతి ఆది, బుధవారాలు ప్రత్యేక పూజలు, పట్నాలు, డిసెంబర్ 21వరకు జాతర ఉత్సవాలు, 22వ తేదీన గురువారం ఉదయం 10గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, చండీ హవనం, పూర్ణాహుతి కార్యక్రమాలలో ఉత్సవాలు ముగుస్తాయి.

స్వామివారి ప్రీతికరమైన అని, బుధ వారాల్లో భక్తులతో రద్దీ పెరుగుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమాలల నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్వామివారికి పట్నాలు చేసి.. బోనాలు తీస్తారు. ప్రసాదం సమర్పించిన తర్వాత భక్తులు బోనాలు ఆరగిస్తారు. స్వామివారికి పలు మొక్కులు చెల్లించుకుంటారు. కుటుంబ సభ్యులు బోనాలు తీసి స్వామివారికి సమర్పించు కుంటారు. అలాగే మల్లన్న పట్నాలు వేయడం, కోరిన కోరికలు తీరితే ఎత్తు బెల్లం పంచి పెట్టడం , తలనీలాలు ఇవ్వడం, బియ్యం సమర్పించడం వంటివే కాకుండా గుండ చిలుక లో నూనె పోయడం, ఆలయ మండపంలో గంటలు కూడా కట్టడాలు, ఒగ్గుడోలు కళాకారులు , శివసత్తుల పూన కాలతో ప్రత్యేక పూజలు, సనాతన విశ్వాసాలు, ఆచార వ్యవ హారాలలో భాగంగా చేస్తారు.

మల్లన్న ఆలయ ఈవో ఎం.విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు సిద్దంకి గంగారెడ్డి, సర్పంచ్ సిద్ధంకి నర్సయ్య, ఉప సర్పంచ్ బేర కిషోర్, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, అర్చకులు, ఒగ్గు పూజారులు వలసిన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి దొంగ మల్లన్న జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నది.

# సీనియారిటీని, సిన్సియారిటిని గుర్తించండి

## గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు దూదేకుల సామాజిక వర్గం వినతి

**జమ్మికుంట నవంబర్ 26 (ప్రజామంటలు):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా మహమ్మద్ అంకూస్ కి అవకాశం కల్పించాలని హుజురాబాద్



నియోజకవర్గం నూర్ భాష (దూదేకుల) సంఘ నాయకులు తెరాస నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి అధిష్టానం తో మాట్లాడి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు బందే అలీ, రఫీ, హుస్సేన్, చిన్న బాబూమియా, హస్సన్, ఫయాజ్, రాజు, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైద్రాబాద్ బయలుదేరిన విహెచ్‌పిఎస్ నాయకులు

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** వికలాంగులకు 6వేల పెన్షన్ పెంపు, వికలాంగుల కార్పొరేషన్ ఏర్పాటుతో పాటూ 25 డిమాండ్ లపై ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి జనగామ జిల్లా, మండల విహెచ్‌పిఎస్ మండల నాయకులు



హైద్రాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళి, నగేష్ జిల్లా నాయకులు కౌడగని మహేందర్, ఈగ చక్రపాణి కుంటి.వెంకటయ్య, గడ్డం సోమరాజు, గడ్డం సందీప్ చిలుక రమేష్, దేవర భిక్షపతి దున్నపోతుల రాజు, ఉడుత అనిల్, ఆరేళ్ల భిక్షపతి, గూడెం అవినాష్, మంతపురి సోమయ్య, దున్నపోతుల యాదగిరి, రాజు, నర్సయ్య, సిద్ధులు, శ్రీనివాస్, కిష్టారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌ను కలిసిన జనగామ గిరిజన సంఘాల నాయకులు

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రహ్లాద జోషిని జనగామ జిల్లా గిరిజన



సంఘాల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తో మాట్లాడుతూ.... జిల్లాలో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందులో ముఖ్యంగా భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారంలో గిరిజనులకు సహకారం అందించాలని కోరారు. కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, అజ్మీరా స్వామి నాయక్,బానోతు బిక్షపతి నాయక్ ,2వ వార్డ్ కౌన్సిలర్ వంకుడోత్ అనిత, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా వాసు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు లకావత్ నరేష్ నాయక్, ఎఐబిఎస్ ఎస్ జిల్లా నాయకులు కిమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 'అనిల్ స్రవంతి' స్వర్ణకారుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** మట్టెవాడ స్వర్ణకారుల కుటుంబం అనిల్ స్రవంతి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడడం అత్యంత బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు మంగళంపల్లి జనార్దన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుటుంబానికి శ్రద్ధాంజలి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్య దోరిణి బీసీలు కులవృత్తులు నిర్వీర్యం అయ్యాయని, కులవృత్తులపై ఆధారపడినవారికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకారుడు అనిల్ తన భార్య విషం తాగి తన పెద్ద కొడుకు ఇంటిలో లేనందున చిన్న కొడుకు విషమని తెలుసుకొని అమాయకుడు దేవుని తీర్థమని తాగి ఉమ్మేయడం వల్ల బ్రతికి బయటపడగా అనిల్ స్రవంతి మిట్ట మధ్యాహ్నం ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రెసియో ప్రకటించి పిల్లల సంరక్షణ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా బీసీల జనగణన తేల్చి బీసీల జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించిన నిధులను మంజూరు చేయాలని, కులవృత్తులకు బీసీ బంధు ప్రకటించి పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని జనార్దన్ డిమాండ్ చేశారు.



జగిత్యాల పట్టణం లోని 8వ వార్డ్ లో మున్సిపల్ నిధులు 5 లక్షలతో జరుగుతున్న మురికి కాలువ పనులని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న తెరాస సీనియర్ నాయకులు జితేందర్ రావు, కౌన్సిలర్ వారాణసి మల్లవ్వ తిరుమలయ్య, డిఈ రాజేశ్వర్, ఏఈ అనిల్, వర్క్ ఇన్స్పెక్టర్స్, వార్డ్ ఆఫీసర్స్, సిబ్బంది, వార్డ్ ప్రజలు తదితరులు

# భారత రాజ్యాంగం గురించి అందరికీ అవగాహన కల్పించడమే మా లక్ష్యం

- గాజుల నాగరాజు

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా అంబెద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల నాగరాజు డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాజుల నాగరాజు మాట్లాడుతూ.... అనేక సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, మతాల కలయిక అయిన భారత దేశానికి రాజ్యాంగం రూపొందించడం ఒక సవాలు వంటిదన్నారు. అంబేద్కర్ దాన్ని స్వీకరించి మహోన్నతునిగా నిలిచారన్నారు. 1949లో రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం 2015లో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అంతకుముందు ఈ రోజును 'లా డే' గా పాటించేవారని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి దాదాపు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని పేర్కొన్నారు. రాజ్యాంగం యొక్క అసలు కాపీ చేతితో వ్రాయబడిందని ఆయన తెలిపారు. నవంబర్ 26ని నేషనల్ లా డే అని కూడా అంటారన్నారు. రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం భారత పౌరులలో రాజ్యాంగం గురించి అవగాహన కల్పించడం మరియు రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడం అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో భారత రాజ్యాంగం, వాటి విలువలు, ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని గాజుల నాగరాజు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి ప్రతి ఏటా నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ



దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో రాజ్యాంగం గురించి తెలిసిన అనుభవజ్ఞులచే ఉపన్యాసాలు, వ్యాసరచన తదితర కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాజ్యాంగం ఆమోదిత దినోత్సవాన్ని 2015, నవంబర్ 26న జరుపుకుందన్నారు. రాజ్యాంగం పీఠిక ప్రజల రోజువారీ జీవితంలో భాగంగా మారాలన్నారు. అదే మన లక్ష్యం. మన రాజ్యాంగాన్ని మరింతగా తెలుసుకునేలా అందరికీ స్ఫూర్తినిచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా సర్కార్ దవాఖానాలు

- ప్రభుత్వ వైద్య సేవలో పెను మార్పులు తెచ్చిన సీఎం కేసీఆర్
- గాంధీ ఆసుపత్రిలో టిఫా స్కానింగ్ మెషిన్ల ప్రారంభం
- మంత్రి తలసాని

**సికింద్రాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లోని వైద్య సేవలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గాంధీ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన రెండు టిఫా స్కానింగ్ మిషన్ లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఫా స్కానింగ్ తో గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్య స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ స్కానింగ్ కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో 3 నుండి 5 వేల రూపాయల వరకు వసూలు చేస్తారని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రూ. 20 కోట్ల వ్యయంతో 56 టిఫా స్కానర్ లను కొనుగోలు చేసి ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ హాస్పిటల్స్ లలో ప్రారంభించినట్లు వివరించారు. ఈ స్కానర్ తో గర్భిణీ కి పరీక్ష నిర్వహించడం వలన గర్భంలోని శిశువు అవయవాల ఎదుగుదలలో లోపాలు ఉంటే ముందే తెసుకొని అవసరమైన జాగ్రత్తలు, వైద్యం చేసే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వందల కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకు రావడమే కాకుండా హాస్పిటల్స్ అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. ఎంతో చరిత్ర కలిగిన గాంధీ హాస్పిటల్ లో కార్పోరేట్ హాస్పిటల్స్ కు దీటుగా అనేక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని



చెప్పారు. ఇప్పటికే గాంధీ హాస్పిటల్ లో క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభింబామని , దీనితో గుండె సంబంధిత ఇబ్బందులను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇదే కాకుండా సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ వంటివి కూడా అందుబాటులోకి తీసుకువచ్చిన విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, కార్పొరేటర్ హేమలత, ఆర్ఎంవో డా. జయకృష్ణ, వైద్యులు డా. శాంతి, డా. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు పేరిట ఉపాధ్యాయులను ఒత్తిడి చేయవద్దు

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంను పటిష్ఠం చేయాలని ఎఫ్ ఎల్ ఎన్ తొలిమెట్టు ప్రోగ్రాంను తీసుకువచ్చి ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయడం సరియైన కాదని తెలంగాణ ఎస్.సి., ఎస్.టి. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు శాగ కైలాసం అన్నారు. శనివారం ఎంపిపిఎస్ హరిజన కాలనీ, ధర్మ కంచలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్. సత్తయ్య అధ్యక్షత వహించగా శాగ కైలాసం మాట్లాడుతూ.... రాష్ట్రంలో గత 2 యేండ్ల పాటు కరోనా మహమ్మారి వల్ల ప్రజలు ఇబ్బందులకు ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు సాగుతుంటే, విద్యార్థుల 1వ తరగతి నుండి 3వతరగతి చేరుకుంటే విద్యార్థుల అభ్యస సామర్థ్యాలు పడి పోయాయని, అలాంటి సమయంలో తొలిమెట్టు కార్యక్రమం తీసుకువచ్చి విద్యార్థుల నుండి పడిపోయిన సామర్థ్యాలు పెంపొందించే దిశలో వెంటనే ఫలితాలు రావాలని ఉపాధ్యాయులను లెస్సన్ వ్రాయమని వెంబడి పడి, ప్రతి స్కూల్ కాంప్లెక్స్,హెచ్.ఎం. నోడల్ అధికారుల నుండి పాఠశాల విద్యా సంచాలకులు వరకు పాఠశాలను సందర్శించడం, ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరియైనకాదని అన్నారు. జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల



సామర్థ్యాలు పరీక్షించే నేపంతో పాఠశాల సందర్శించడం ఒకవైపు విద్యార్థులు, ఉపాధ్యాయులను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాడా రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి, రాఘవులు, జిల్లా నాయకులు, రాములు, రవీందర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** కేజీబీవీ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా చేపట్టారు. రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు ఇచ్చిన విధంగా వేతన స్కేలు మంజూరు చేయాలి. సర్వీస్ నిబంధనలు మరియు సెలవు నిబంధనలు రూపొందించాలి. ప్రత్యేక అధికారులకు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ నుండి మినహాయించాలి. కేజీబీవీ విద్యార్థినిలకు ట్రంకు బాక్సులు, బెడ్ షీట్లు సమకూర్చాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) డిమాండ్. కేజీబీవీ మరియు యుడిఆర్ఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో రెండవ దశ ఆందోళన కార్యక్రమం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించడం అయినది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ మాట్లాడుతూ.... కేజీబీవీ పాఠశాలల్లోని బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీరి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం లేక ఇబ్బందులు పడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలని, రెగ్యులర్ వేతన స్కేలు మంజూరు చేయాలని, కాంటాక్ట్ వ్యవస్థను రద్దు పరచి రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు మల్లె అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని, సర్వీస్ నిబంధనలు రూపొందించాలని, ప్రత్యేక అధికారులను మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ నుండి మినహాయించాలని, పాఠశాలలో మ్యాట్రిన్లను నియమించాలని, కేజీబీవీ లోని పీఈటీ పోస్టులను పీడీలుగా ఉన్నతికరించాలని, పాఠశాలకు అవసరమైన రైస్ బ్యాగులు వంట దినుసులు నేరుగా పాఠశాలకు చేర్చాలని, విద్యార్థినిలకు ట్రంకు బాక్సులు బెడ్ షీట్లు సమకూర్చాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని తదితర డిమాండ్లతో నిరసన కార్యక్రమం నిర్వహించి




ప్రభుత్వానికి మెమొరండం సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా మూడవ దశ ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా ఉండడానికి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల గోవర్ధన్ మరియు జిల్లా నాయకులు రాచమల్ల మహేష్, వేముల సుధాకర్, ఫక్రోద్దీన్, కేజీబీవీ ఉపాధ్యాయులు నివేదిత, రజిత, స్వరూప, కే. రజిత, కమల, గౌతమి, లావణ్య, పద్మారాణి, లత, మల్లేశ్వరి, నమిత, గంగమణి, హరిప్రియ, అశ్విని, స్రవంతి, సుమలత, రాజ్యలక్ష్మి, జమున, తార తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించాలని అధికారులు



అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వామనమూర్తి, డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ మల్లయ్య, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ, దినేష్, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగెం, శ్రీరాంపూర్‌లలో రాజ్యాంగ దినోత్సవం

**మల్లాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** ఆల్ ఇండియా అంబెద్కర్ యూత్ మల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు జంగం దినేష్ ఆధ్వర్యంలో



సంగెం శ్రీరాంపూర్ లో 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత దేశంలో ఉన్న ప్రజలకు కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం కల్పించింది రాజ్యాంగ . అంత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు ప్రపంచ దేశాలు తిరిగి మనకు అందించడానికి అంబెద్కర్ కృషి చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ రాజ్యాంగన్నీ చదివి హక్కులు తెలుసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బబ్బూరి రాజేందర్, అరుణ్, జె. మోహన్, రవి, హరీష్, మల్లేష్, మహేష్, కార్తిక్, ఉదయ్, శ్రీను, రాహుల్, ఇమాన్యాల్ ప్రణయ్ జెస్వంత్, ప్రణీత, నర్సయ్య, రటిల్, అభిలాష్, అనూష, అక్షయ మరియు సంగెం శ్రీరాంపూర్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**మల్లాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమం నిర్వహించిన



మల్లాపూర్ గ్రామ నాయకులు కాకర మాధవ్ రెడ్డి మరియు, మల్లాపూర్ మండల అధ్యక్షులు ఎండీ సాదుల తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా హాజరైన కోరుట్ల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ మానుక ప్రవీణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సాయశక్తుల ప్రయత్నం చేస్తామన్నారు. అలాగే నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ.... తెలంగాణలో దొరల గడీల పాలన జరుగుతుందని, దొరల పాలనకు కోరుట్ల నుండే అంత పలుకుతామని దీనికి మల్లాపూర్ నాంది అని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం మొత్తం తిరిగి ఇంటింటికి తెలుగుదేశం పార్టీని తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు పోతని సత్యం జరిపోతుల చందు, ఎనుగందుల శ్రీనివాస్, కటకం మహదేవ్, గజల్ గణేష్, చిప్ప రాజశేఖర్, చిలివేరి రాజేష్, కాకర ఉదయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న యువత

**మల్లాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్పంచ్



భుక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, టెన్త్ మెమో 2 ఫొటోస్ తీసుకువచ్చి తమ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రవీందర్, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ మహిపాల్, బిఎల్వో లు రమేష్, లత, లక్ష్మి, విఆర్ఏ మహేందర్ తదితరులు హాజరయ్యారు.

# రాజ్యాంగం అమలులో లోపించిన చిత్తశుద్ధి!

భారత రాజ్యాంగాన్ని తుచ తప్పకుండా అమలు చేస్తున్నామా అన్న ఆత్మవిమర్శ ఇప్పుడు పాలకులకు అవసరం. వారు తమకు అనుకూలంగా చట్టాలను అమలు చేసుకుంటూ పోతున్నంత కాలం మన ప్రజలను బాగు చేయలేమని గుర్తించాలి. మన రాజ్యాంగం మేరకు ప్రజలకు సేవ చేస్తున్నామా లేదా అని గుండెమీద చేయి వేసుకుని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన సమయమిది. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకునే సంప్రదాయం 2015 నుండి కొనసాగుతుంది. అలాగే ఈరోజునే జాతీయ న్యాయ దినోత్సవాన్ని కూడా జరుపుకుంటూ వస్తున్నాం. భారత రాజ్యాంగం అమలు 1947 ఆగస్టు 15న భారత స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగ రచనకి సన్నాహాలు జరిగాయి. రాజ్యాంగ నిర్మాణం కోసం చాలా కసరత్తులు జరిగాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి అంబేద్కర్ సారథ్యంలో కమిటీ పూర్తి స్థాయి రాజ్యాంగాన్ని రూపొందించింది. అనేక మేథోమథనాల మధ్య భారత ప్రజల శ్రేయస్సు కోసం లిఖిత రాజ్యాంగాన్ని రచించారు. 1949 నవంబర్ 26న అప్పటి అసెంబ్లీ దీన్ని ఆమోదించింది. రెండు నెలలు తర్వాత 1950 జనవరి 26న భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. ఆనాటి నుంచి దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ దినోత్సవం 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నవంబరు 19న కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అంతకుముందు ప్రతి ఏటా ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవంగా మాత్రమే జరుపుకునేవారు. 1979లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఎమ్. సింఘ్వి సూచన మేరకు ఆ రోజును జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించారు. అయితే మనం మన రాజ్యాంగాన్ని అక్షరబద్ధంగా,స్ఫూర్తితో పాటిస్తున్నామా అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. మనం ఎటువైపు వెళ్తున్నామో, మన ప్రాధాన్యత ఏమిటి, దేశాన్ని ఎటువైపు తీసుకెళ్తున్నామో మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన అవసరాన్ని పాలకులు గుర్తించాలి. విభిన్నమైన మన దేశాన్ని.. మన రాజ్యాంగం ఏకీకృతం చేసిందనడంలో సందేహం లేదు. ఎన్నో అవరోధాల తర్వాత రాజ్యాంగాన్ని రచించినట్లు ప్రజలు గుర్తించాలి. స్వతంత్రంగా ఉన్న రాష్ట్రాలను మన రాజ్యాంగం ఏకంగా చేసింది. బ్రిటిష్ వారు వదిలి వెళ్లిన తరవాత ఎన్నో మార్పులు,చేర్పులు జరిగాయి. ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నాం. అయినా రాజ్యాంగం నేటికీ అపహాస్యం అవుతూనే ఉంది. దానికి పాలకులే ప్రధాన కారణం.



తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకుంటూ..తమ మనోగతాలకు అనుగు ణంగా పాలన చేస్తున్నారే తప్ప ప్రజలు,దేశం అన్న చిత్తశుద్ధితో పాలన సాగించడం లేదు. అనేక మంది నేతలు తమ మేథోమథనంతో రాజ్యాంగాన్ని రచించినా ఇంకా వెలితి కనిపిస్తునే ఉంది. మహాత్మాగాంధీతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఎంతో మంది నేతలు భారత ఉజ్వల భవిష్యత్‌కు కలలు కన్నారు. కానీ నాయకులు అభివృద్ధి చెందుతున్నా ప్రజలు ఇంకా కూడు,గూడు, గుడ్డ కోసం అలమటి స్తున్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాణంపై ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఉంది. మన హక్కుల రక్షణ కోసం మన విధులు ఏంటో తెలుసుకోవాల్సి ఉంది. న్నారు. ఈ రోజు మనం మన రాజ్యాంగం చెప్పినదంతా అనుసరించి పాలన చేస్తున్నామా అన్న ఆత్మపరిశీలన చేసుకోవా ల్సిన అవసరం ఉంది. రాజ్యాంగాన్ని భారతదేశానికి స్వాతంత్ర్యం పొందిన వారు రచించారు. అయితే ఈరోజు మనం రాజ్యాంగం లోని ఒక పేజీని కూడా అనుసరిస్తున్నామా అని తర్కించుకోవాల్సి ఉంది.

కుటుంబ పాలన వల్ల దేశం ఎంతో వెనకబడి పోయింది. స్వార్థ పరులు, గుండాలు, దోపిడీదారుల కారణంగా కూడా మనమెంతో నష్టపోయాం. తరతరాలు ఒకే కుటుంబం చేతుల్లో ఉంటే, అది ఆరోగ్యకరమైన ప్రజాస్వా మ్యానికి సవాలుగా మారుతుంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాజకీయ పార్టీలను గమనిస్తే..ఇలాంటి ధోరణి ప్రజాస్వామ్యానికి పనికి రాదని గుర్తించాలి. రాజ్యాంగం చెప్తున్న దానికి ఇది విరుద్ధమని ప్రజలు గుర్తించాలి. కుటుంబాల చేతుల్లో ఉండే పార్టీలవల్ల ప్రజలకు మేలు జరగదు. ఒకే కుటుంబం నుంచి పార్టీలోకి ఎక్కువ మంది రావద్దన్న ఆంక్షలు ఉండి తీరాల్సిందే.అయితే యోగ్యులైన వారు ఒకే కుటుంబంలో ఎందరు ఉన్నా.. ప్రజల దీవనెలు ఉంటే.. వారంతా పార్టీలో సేవ చేయవచ్చు. కానీ ఒక పార్టీని తరతరాలు ఒకే కుటుంబం ఏలితే, ఆ పార్టీలో ఉన్న వ్యవస్థలన్నీ ఒకే కుటుంబం వద్ద ఉంటే, అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తుంది. భారత రాజ్యాంగం మనకు నిత్య భగవత్ గీత కావాలి. దేశం పట్ల మన కర్తవ్యాన్ని నిర్వర్తించేందుకు రాజ్యాంగం మనల్ని ప్రేరేపించేలా చూసుకోవాలి. ప్రతి ఒక్కరం దేశం కోసం పనిచేయాలని తపిస్తే, అప్పుడు మనం నవ భారత్‌ను నిర్మించవచ్చు. దాదాపు మూడేళ్ళ మేధో మథనం తర్వాత, నవంబర్ 26, 1949 నాడు రాజ్యాంగసభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. రాజ్యాంగ చిత్తు ప్రతికి 7635 సవరణలు ప్రతిపాదిస్తే 2474 ఆమోదం పొందాయి. ఆ మూడేళ్ళలో 53వేల మంది ప్రజలు రాజ్యాంగ సభ చర్చలను ప్రత్యక్షంగా చూశారు. వర్తమాన భారతదేశ శాసన నిర్మాణం, రాజ్యాంగ సవరణలలో ఈ స్ఫూర్తి మచ్చుకైనా కనపడదు. ప్రజలలో, పాలనలో అసలు స్వాతంత్ర్య పోరాట విలువ లు మృగ్యయ్యాయి. మనమంతా ఏటా ఘనంగా రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుకుంటూ పోవడం కాదు..అమలుకు కృషి చేయాలి. రాజకీయాల్లో కఠిన నిబంధనలు రావాలి. ప్రజల హక్కులను కాపాడడానికి రాజ్యాంగం ఉండాలే తప్ప పాలకుల కోసం రాజ్యాంగం ఉండరాదన్న సూత్రాన్ని అమలు చేసుకుంటూ.. కాలనుగుణంగా రాజ్యాంగాన్ని మరింత పటిష్టంగా ముందుకు నడిపించుకుని పోవాల్సి ఉంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## గేదె చూపిన దారి

చాలా రోజుల తర్వాత పొలం చూద్దామని అట్లా పోయిన .మా తాత బర్రెకు నీళ్లు తాగించి, గుడ్డంల కట్టేసి రమ్మన్నడు. సరే అని బయల్దేరితిని. దాన్ని కట్టేసే గుడ్డం చేరాలంటే సరాసరి కిలోమీటరున్నర నడవాలి. ఆ కిలోమీటరున్నర పయనంలో మా గేదె నాకు ఎన్నో విషయాలు నేర్పిన గురువు అయ్యింది.

నా కంటే ముందు నడుస్తూ వాహనాలు వచ్చినప్పుడు రోడ్ దిగుతూ మళ్ళీ ఎక్కుతూ, మనుషుల కంటే బాగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ముందుకు సాగింది.నీటి కుండి దగ్గరకు పోయి నీళ్లు తాగి వెనక్కి తిరిగి గుడ్డం వైపు నడవ సాగింది. దాన్నీ అదుపు చేయడానికి నేను





పట్టుకున్న తాడు ఏదో నామమాత్రంగానే ఉంది. ఒకరకంగా చెప్పాలంటే చాలా రోజుల తర్వాత పొలం వచ్చిందు తొవ్వ మర్చిపోయిండేమో అని మా గేదేనే నాకు దారి చూపినట్లు అనిపించింది.

దారి వెంబడి దాని తోటి గేదెలు కనవడ్డప్పుడు ఒక ఆత్మీయ పలకరింపులా మెడలు తిప్పుతూ వాటి భాషలో యోగ క్షేమాలు అరుసుకుని మెల్లగా నడుస్తుండే, కానీ మనుషులు కుళ్లు కుతంత్రాలతో ఒకరికొకరు ఎదురైతే మెడలు తిప్పుకుని మాట్లాడితే అరిగిపోతమన్నట్టు ఎవరి దారిలో వాళ్ళు పోతున్నారు.

ఆ గేదె తాత చేతిలో పెరిగింది అందుకేనేమో తాత లెక్క నిజాయితీ గల్లది అయింది. దారి వెంబడి ఎన్ని పంట చేన్లున్న ఏ ఒక్క చేన్లకు కూడా తొంగి చూడకుండా మా గుడ్డం వచ్చే వరకు దాని దారిలో అది ప్రయాణించడం నిజంగా నాకు ఎంతో ఆశ్చర్యాన్ని సంతోషాన్ని స్ఫూర్తినిచ్చిమిది. మా గుడ్డం రాగానే రోడ్డు దిగి దానికి నచ్చిన దగ్గర మేస్తుంది. దాన్ని కట్టేసి పోయి ఏమి చేస్తా అని కట్టేయకుండా వదిలేసి అక్కడే యాప చెట్టుకింది బండ మీద కుసున్న. దాని నుండి మనం ఎంతో నేర్చుకోవచ్చు అని మనసులో అనుకుంటూ ఆలోచనల్లో పడ్డా,

మెల్లగా మాపటి జాముకు దగ్గరైంది పొద్దు.

రాక రాక ఒచ్చే పోరడు బర్రెను కట్టేసి రమ్మంటే అటే పోయిండు అనుకుంటా తాత గుడ్డం కాడికి రానే వచ్చిండు. తాతొచ్చి కట్టేసి రమ్మంటే ఈడ్నే ఉన్నవెంది బిడ్డ అనంగానే తాత అలికిడి ఇన్న. బర్రె దాని ఆత్మీయులు వచ్చినట్టు చూస్తూ దగ్గరకొచ్చింది.

మనం ఎంత సాయం చేసిన మరిచిపోయి వెన్నుపోటు పొడిచే మనుషులున్న కాలం ఇది. కేవలం దాని కడుపు నింపుతున్న తాత పట్ల బర్రెకు ఉన్న కృతజ్ఞత నన్ను చాలా ప్రేరేపించింది. తిన్న రేవు మరొవద్దని తాత ఎప్పుడు చెప్పే మాటను మా గేదే నాకు చెప్పకనే చెప్పింది. అప్పటికే సూర్యుడు ఎర్రటి పండై రాలిపోయిండు.

చీకటమ్మ కొంగు మెల్ల మెల్లగా కప్పుతోంది. ఇక గేదే కు తన బాధ్యత ఏదో యాదికొచ్చినట్టు రోడ్డు ఎక్కి ఇంటి బాట పట్టింది.

తొవ్వేంబడి సోపతులైన తోటి బర్లతో కల్సి ర్యాలీ తీస్తున్నట్టు నడవసాగింది. ఆ గేదెలు అన్ని కలిసే ఉంటున్నాయి కానీ వాటి యజమానులైన మనుషులు చాలా మందికి ఒకరికొకరికి మాటలు లేవు. మన యజమానులు మాట్లాడుకోపోతే ఏంది మనము కలిసే ఉందాము అని అవి మాట్లాడుకుంటున్నాయా అని అనిపించింది నాకు.

అట్లా వాకిట్లకు పోతుంటేనే సాయంత్రం అలారం పెట్టుకున్నట్టు ఒక్క అరుపు అరుస్తుంది. వెంటనే దాని దుడ్డే కూడా గంతులేస్తూ అదొక అరుపు అట్లా వాటి భాషలో తల్లి పిల్లల ముచ్చట్లు చూస్తుంటే సంబరంగా ఉంటుండే. కానీ మనుషులేమో తల్లిదండ్రులకేమో పిల్లలు బరువై హాస్టల్ లలో చేర్పిస్తూ భారం తగ్గించుకుంటున్నారు. వృద్ధ తల్లి దండ్రలను వృధాశ్రమాలల్లో వేస్తూ వారిని పట్టించుకువడం లేదు. కానీ జంతువులు పేగు బంధాల పట్ల అలా బాధ్యతగా ఉండటం చూసి నిజంగా మానవజాతి సిగ్గుపడాలి అనిపించింది.

బర్రెను ఇంటి ముంగటి గుంజకు ఉన్న తలుగుకు కట్టేసి కాళ్ళు జేతులు కడుక్కుని ఇంట్లకు పోయి పెద్ద పీట మీద అట్లా ఒరిగిన నాయనమ్మ చాయి తెచ్చింది. చాయి తాగుతూ నా మనసు జంతువుల నుండి ఎంతో నేర్చుకోవాలనే ఆలోచనతో ఇలా ఆలోచించసాగింది. మనుషులు తెలివున్న జంతువులు, జంతువులు తెలివిలేని మనుషులు,మనిషి ప్రవర్తనను కట్టడి చేయుటకు కట్టుబాట్లు నియమాలు, బంధాలు, అన్ని ఉన్న మనిషి వాటన్నింటిని మరచి విచ్చలవిడిగా జంతువు కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నారు, జంతువును కట్టడి చేయనికి బలమైన తాళ్ళు ఉపయోగిస్తుంటాము, కానీ ఒకే రకమైన జీవనానికి అలవాటు పడ్డ జంతువు కొద్దీ రోజులకు ఆ తాళ్ళు, పగ్గాలు ఉన్న లేకున్నా దాని దారిలో అది విచక్షణతో వెళ్తుంది, కానీ కోరికల కొలిమిలో రగులుతున్న మనిషి ఉసరవెల్లి, అమీబాల కన్న వేగంగా రంగులు ఆకారాలు మారుస్తున్నారు, చెప్పేది ఒక్కటి చేసేది ఇంకొక్కటి బలంగా వాదిస్తే నిజం అబద్ధమైతది, అబద్ధం నిజమైతదని నమ్మి , నమ్మిన వారిని నట్టేట్లో ముంచుతూ అవసరం, మోసం, పైకం, కామం అనే నావపై విహరిస్తున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో నటన అంతర్లీనంగా ఒక జ్ఞానేంద్రియమై ఉంటుంది. నటనతోనే జీవిస్తూ మంచి, చెడు,ధనిక, పేద, లోభి ఇలా నానరకాల ముద్రలు వేసుకుని బతుకుతున్నారు. కానీ జంతువులకు నటించాల్సిన అవసరం లేదు, వాటి మధ్య ఏ రకమైన వ్యత్యాసాలు లేవు, ఎదుగుతున్న వాడిని తొక్కాలనే ఆలోచన లేదు, మాయమాటలతో మసిపూసి మారేడు కాయ చేసి అమాయకులను మోసం చేయాలనే కోరిక లేదు.

అందుకే జంతువులు కేవలం జంతువులే, వాటికి మనుషుల వలే మంచి చెడు అనే గుణాలు లేవు. మనుషులకే అన్ని గుణాలు మానవత్వం లేని గుణాలు. తోటి మనిషి నుండి నేర్చుకుంటే ఎలాగూ చెడిపోతాం అందుకే జంతువుల నుండి నేర్చుకుంటున్న, మీరు కూడా జంతువుల నుండి నేర్చుకోండి ఎంతో కొంత మంచి జరుగుతది, మనుషుల కంటే జంతువులే కొంత నయం.

-వేల్పుల రాజు
ముంద్రాయి, సిద్దిపేట జిల్లా
9701933704.

## స్త్రీ చైతన్యం, పోరాట స్ఫూర్తి ...ఓల్గా రచనల లక్ష్యం

### నవంబర్ 27...ఓల్గా జన్మదిన సందర్భంగా

పోపూరి లలిత కుమారి. ఈ పేరు చాలా మంది సాహిత్యా భిమానులకు అపరిచితం. కానీ ఓల్గా అంటే- తెలియని సాహితీ ప్రియులు లేరు. తెలుగునాట ఆమె పరిచయ అవసరం అసలే లేని అభ్యుదయ రచయిత్రి. ఓల్గా అంటే వేయి వోల్టుల ఒక అక్షర ప్రవాహం. ఆమె రచనలు కణకణ మండే నిప్పు కణికలు. ఆమె ప్రసంగాలు భగభగ మండే నినాదాలు. ఓల్గా అసలు సిసలైన స్త్రీ వాది. ఆమెకు స్త్రీవాదమే సందర్భం. స్త్రీవాదమే ఉద్యమం. స్త్రీవాదమే సాహత్యం. స్త్రీవాదమే నేపథ్యం. స్త్రీవాదం సాహిత్యం లోనూ, సమాజంలోనూ బలంగా



నాటుకు పోవాలన్నదే ఆమె సంకల్పం. బలమైన ఉద్యమాలను నిర్మించుకుంటూ వెళ్తే తప్ప ఆకాశంలో సగం అవకాశంలో సగం లాంటి పదాలకు న్యాయం చేకూరదని ఆమె నమ్మారు. అందుకు ఆమె సాహిత్యాన్ని ఎంచుకున్నారు. ఆమె పెరిగిన నేపథ్యం, చుట్టూ ఉన్న సాన్ని హిత్యం, చదువుకున్న సాహిత్యం- అన్నీ కలగలిపి అభ్యుదయ భావాలకు ఊపిరి లూదాయి. గోర్కీలాంటి అనువాద పుస్తకాలు. పదో ఏటనే శ్రీశ్రీ మహాప్రస్థానం ఆమెపై ఎంతో ప్రభావం చూపాయి. తర్వాత చలం, కొడవటిగంటి కుటుంబరావు రచనల వల్ల ప్రభావితమై, స్త్రీ చైతన్యము అంశముగా రచనలు చేసి, తనకై ఒక ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఓల్గాగా సుపరిచితులైన "పోపూరి లలిత కుమారి"కి ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయ, సాహిత్య రంగపు చర్చలో స్త్రీవాద ధఅక్పథాన్ని ప్రవేశ పెట్టిన తెలుగు రచయిత్రిగా ఆమె గుర్తింపు పొందారు. ప్రగతిశీల రచయిత్రిగా... ఓల్గా కథలు, నవలలు, పద్యాలు స్త్రీ సాహిత్య ములో ఎన్నదగినవి.

పత్రికలలో, సాహిత్యములో, అనువాద ములలో మహిళా హక్కులపై విస్తఅత చర్చలకు ఆమె తెర లేపారు. స్త్రీవాద ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఓల్గా, తనను తాను తెలుగులో గురజాడ అప్పారావు వ్రాసిన కన్యాశుల్కంతో ప్రారంభమైన అభ్యుదయ రచనా పరంపరలో భాగంగా కూడా భావించారు.

నవంబర్ 27, 1950న గుంటూరు జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామములో పోపూరి వెంకట సుబ్బారావు, వెంకట సుబ్బమ్మ దంపతులకు ఆమె జన్మించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు సాహిత్యంలో స్నాతకో త్తర విద్య (ఎం.ఎ) పూర్తి చేసిన తర్వాత తెనాలిలోని వి.ఎస్.ఆర్. కళాశాలలో తెలుగు అధ్యాపకు రాలిగా పనిచేశారు. చలన చిత్ర రంగములో 'ఉషా కిరణ్' సంస్థకు కథా రచయిత్రిగా పనిచేసి మూడు చిత్రాలు నిర్మించి పురస్కారాలు పొందారు. ఆమె రాసిన "స్వేచ్ఛ" నవలను వివిధ భారతీయ భాషల్లోకి అనువదించ డానికి నేషనల్ బుక్ ట్రస్టు స్వీకరించింది.1986 నుండి 1995 వరకు ఆమె ఉషా కిరణ్ మూవీస్ లో సీనియర్ కార్యవర్గ సభ్యురాలిగా పని చేసారు. 1991 నుండి 1997 వరకు అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ కు అధ్యక్షురాలిగా పని చేసారు. అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు ఓల్గా వ్రాసిన 12 రచనలను, ఆమె కథల ఆంగ్లానువాదములను తమ సంగ్రహములో చేర్చారు.

రాజకీయ కథలు -1993, స్వేచ్ఛ - 1994, సహజ - 1995, ప్రయోగం - 1995, మానవి - 1998, కన్నీటి కెరటాల వెన్నెల - 1999, గులాబీలు - 2000, అకాశంలో సగం (ఉత్తమ నవల పురస్కారం), పలికించకు మౌన మఅదంగాలు, అలజడి మాజీవితం, జీవితం, కన్నీటి కెరటాల వెన్నెల, అక్షర యుద్ధాలు - 2009, అతడు - ఆమె మనం - 2005, నవలా మాలతీయం - 2006, సరిహద్దులు లేని సంధ్యలు తదితరాలు ఆమె ప్రముఖ రచనలు.

"స్వేచ్ఛ" నవలకు 1987 - ఉషోదయ పబ్లికేషన్స్ వారి ఉత్తమ నవల రచయిత అవార్డు, 1990 - ఉదయం మాగజిన్ వారు తోడు' అనే కథకు ఉత్తమ నవల రచయిత అవార్డు, 1998 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నంది అవార్డు ఉత్తమ కథ రచయిత, 1999 - తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ స్త్రీ రచయిత అవార్డు, 2014 - లోక్ నాయక్ ఫౌండేషన్ సాహితీ పురస్కారానికి ఓల్గా ఎంపిక య్యారు. 2015 - ఆమె వ్రాసిన "విముక్త" కథల సంపుటి ద్వారా ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైనారు. ఈ సంకలనాన్ని డాక్టర్ కె.రామ చంద్రమూర్తి, డాక్టర్ ఎ.మంజులత, డాక్టర్ జి.యోహాన్ బాబుల జ్యూరీ బఅందం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ కథల గురించి ఓల్గా... వర్తమాన సమాజంలో స్త్రీల వేదనలకు ప్రాతినిధ్యం వహించే కథలు కూడా. ఇవాల్టి సమాజంలో అనేక ఆంక్షలకూ అవమానలకూ హింసలకూ గురై వాటినధిగమించి లేస్తున్న స్త్రీలు కొందరైతే, వాటిలోనే కూరుకుపోయి వాటిని దాటలేక, దాటాలని తెలియక, నానా యాతనలు పడుతున్న స్త్రీలెందరో - తమను హింసించే భర్తల నుండి విముక్తం కావాలనే స్పఅహ లేకుండా వారిని ద్వేషిస్తునే, అసహ్యించు కుంటునే వారిని గట్టిగా పట్టుకునే స్త్రీలు - ద్వేషంతో తమను తాము హింసించుకోడం అలవాటైన స్త్రీలు - ఆ స్త్రీల కోసం ఈ కథలు అని పేర్కొన్నారు. స్వేచ్ఛ ఎవరో ఇచ్చేది కాదు. ఎవరినుండి సాధించుకునేది కాదు. మన అవసరాలను, మన ఉనికికి అత్యవసర విషయాలను మనం గుర్తించడమే స్వేచ్ఛ. నిజానికి అది సాధించడం చాలా కష్టం" అంటారు స్వేచ్ఛ నవల రాసిన సందర్భంలో. స్త్రీ ఎదుర్కొనే ప్రతి సమస్య గురించీ ఆమె ఒకో కథలో కనిపి స్తుంది. ప్రత్యేకత దాని ప్రయోజ కత్వం. తాను సాహిత్యానికి ఓ ప్రయాజనం ఉండాలన్న ఆశయంతోనే రచనలు మొదలు పెట్టానని చెబుతారు ఓల్గా.

ప్రతి కథలోనూ తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుం టారు. అందుకనే ఆమె కథలో ఓ సూటిదనం కనిపిస్తుంది. అందులో ఒకోసారి సుదీర్ఘమైన చర్చలూ వినిపిస్తాయి. చివరికి ఓ పరిష్కారమూ ఉంటుంది. ఇలా స్త్రీ విముక్తి కోసం ఆమెకు ఉన్న మొక్క వోని ధఅఢ సంకల్పం ఆమె ప్రతి కథలోనూ కనిపిస్తుంది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## "సాహితీ, సినీ కళామ తల్లుల ముద్దుబిడ్డ బొల్లిముంత"

(ప్రముఖ సాహితీవేత్త, సినీ మాటలు, పాటల రచయిత బొల్లిముంత శివరామకృష్ణ గారి జయంతి సందర్భంగా)

బొల్లిముంత శివరామకృష్ణ తెలుగు సాహితీ పూతోటలో విరబూసిన సాహితీ సుగంధ పరిమళ పుష్పం. ఈ సుగంధ పరిమళాల్ని వీరు అన్ని రంగాల్లో విర బూయించి ఇందు కలరు అందులో లేరు అన్న సందేహము వలదు ఎందెందు వెతికినా బొల్లిముంతవారే అన్న చందాన అన్ని రంగాల్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలి "బహుముఖ ప్రజ్ఞ" అన్న పదానికి సరికొత్త అర్థాన్ని తెచ్చారు. ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి ఉపాధ్యాయుడుగా, ఉద్యమ కారునిగా, కమ్యూనిస్టు కార్యకర్తగా, కథకుడిగా, అభ్యు దయ రచయితల సంఘం నేతగా, నవలా రచయితగా, నాటక కర్తగా, నటుడిగా, సంపాదకునిగా, సినీ పాటల రచయితగా, సినీ మాటల మాంత్రికుడిగా (రచయితగా), స్క్రీన్ ప్లే గా.... ఇలా అన్నింటా తన ప్రతిభకు పట్టం కట్టి సమాజానికి మార్గదర్శకులయ్యారు. ఈ సాహితీ సుగంధ పుష్పం బొల్లిముంత శివరామకృష్ణ 27 నవంబర్, 1920న గుంటూరు జిల్లా వేమూరు మండలంలోని చదలవాడ గ్రామంలో అక్కయ్య, మంగమ్మ పుణ్య దంపతుల ఇంట సాహితీ మాత ముద్దుబిడ్డగా జన్మించారు.

వీరు చిన్నతనం నుండి చదువులో ఎంతో ఆశక్తి కనబరిచేవారు. గుంటూరులో హైయ్యర్ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేశారు. ట్రైనింగ్ చేస్తున్నప్పుడే విద్యార్థి ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొనేవారు. ఈ ఉత్సాహంతోనే వీరు అభ్యుదయభావాలు, కమ్యూనిస్టు భావాలు బాగా అవలోకనం చేసుకుని హేతువాదం వైపు పయనించారు. అప్పటి మద్రాసు ప్రభుత్వం ఆంధ్రులపై చూపుతున్న వివక్షని తరిమెల నాగిరెడ్డి గారి గళంలో పలికించి సంచలనం సృష్టించారు. బొల్లిముంత వారి



తండ్రి పాఠశాల నడుపుతుండడంతో వీరు అదే పాఠశాలలో చాలా కాలం ఉపాధ్యాయులుగా పనిచేశారు.

అభ్యుదయ భావాలు ఉగ్గుపాలతో అవపోసన పట్టిన బొల్లిముంత శివరామకృష్ణ గారు జస్టిస్ పార్టీ ప్రభావం, త్రిపురనేని రామస్వామి గారి ప్రభావం తోడవడంతో ఎంతో ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. వీరికి రచనా వ్యాసంగంపై కూడా ఆసక్తి మెండుగా ఉండేది. అప్పట్లో త్రిపురనేని రామస్వామి గారు కథలు బాగా రాసేవారు. వారిని ఆదర్శంగా తీసుకుని శివరామకృష్ణ గారు కూడా రచనలకు శ్రీకారం చుట్టారు. పదహారేళ్ళ అతి చిన్న వయసులోనే "ఏటొడ్డు" అనే చక్కని కథని రాసి మద్రాసు నుండి వెలువడే "చిత్రాంగి" అనే పత్రికకి పంపారు. వెంటనే పత్రికలో ప్రచురించారు. ఇది వీరు రాసిన తొలికథ. పోరాటపటిమ కూడా మెండుగా ఉండటంతో అధ్యాపక వృత్తికి రాజీనామా చేసి వ్యవసాయ కార్మిక సంఘం లో చేరి చల్లపల్లి రాజా వారికి వ్యతిరేకంగా జరిగిన భూ పోరాటంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. మీరు వ్యవసాయ కూలీలు, ఇతర నిరు పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఇంకా ప్రము ఖులతో కలిసి అభ్యుదయ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ పోరాటాల స్ఫూర్తితో "మృత్యుంజయులు" అనే గొప్ప నవల రాశారు. ఈ నవల పోరాట పటిమకు నిలువెత్తు నిదర్శనం.

చనిపోయే వారికి రెండు చావులు ఉండవని, దిన దినగండంగా ప్రతి నిత్యం చస్తూ బతకడం కన్నా భావి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం చావడం మేలని ఎంతో ఆవేదనగా చెప్పారు. జెండా చేతబూని పోరాటం చేస్తూ నేలకొరిగిన వీరులే ఈ మృత్యుంజయులు నవలలోని హీరోలు. నవలలోని ప్రధాన పాత్రలన్నీ కూడా పోరాటంలో మరణిస్తాయి, అంటే వీరమరణం పొందాయన్నమాట. రచయిత దృష్టిలో వీరంతా మృత్యువును జయించిన వారు.

ఇంకా వీరు "గంగినేని ఎర్రజెండాలు, వట్టికోట ప్రజల మనిషి, మృత్యు నీడలో తిరునగరి, సంగం" వంటి స్ఫూర్తిదాయకమైన నవలను రాశారు. వీరు బుర్రకథలు, హరికథలు కూడా అద్భుతంగా రాశారు. బెంగాల్ కరువు పై బుర్రకథ, రైతుబిడ్డ హరికథ రాశారు. ఇంకా సూక్ష్మంలో మోక్షం, అంతరాత్మ అంత్యక్రియలు, శివ రామకృష్ణ కథలు, వ్యక్తి స్వాతంత్ర్యం, దేశం ఏమయ్యేట్టు..." లాంటి కథల్ని సాహితీ పూతోటలో అందంగా విరబూయించారు. అలాగే పద్య నాటకాలు రాయడంలో వీరికి రారు వేరెవ్వరు సాటి అన్న చందన "రాజకీయ గయోపాఖ్యానం, రాజకీయ కురుక్షేత్రం..." వంటి పద్య నాటకాలు రాసి ప్రముఖుల మన్ననలు అందుకున్నారు. "దొంగ దొరికింది, భలే మంచి చౌక బేరం" వంటి రేడియో నాటికలు సినిమా కథలకు ధీటుగా రాశారు. మరో అద్భుతమైన నాటకం "అందరూ బతకాలి", ఈ నాటకాన్ని రక్తకన్నీరు నాగ భూషణం గారు వందకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. దీనిని బట్టి బొల్లిముంత శివరామ కృష్ణ రచనా పటిమ ఎంత గొప్పదో మనం అర్థం చేసుకోవచ్చు. అలాగే కొడవటి గంటి కుటుంబరావు గారు రాసిన "పిల్లి" అనే కథ పై "కొడవటిగంటి తిరోగమన యాత్ర" అంటూ అద్భుతమైన విమర్శ వ్యాసం రాశారు. ఇంకా వీరు "నగారా" అనే పత్రికను కూడా నడిపారు. 1965లో విశాలాంధ్ర వారు ప్రారంభించిన ప్రతిభ వారపత్రికకు సంపాదకులుగా కొంతకాలం విధులు నిర్వహించారు. బొల్లిముంత వారు సినీవినీలాకాశంలో కూడా వెండితెర జిలుగు వెలుగుల్ని అందంగా వీరబూయించి చుక్కల్లో చంద్రుడిలా వెలిగారు. "మనసే అందాల బృందావనం.. "అంటున్న మనసు కవి ఆత్రేయగారి దగ్గర 1960లో సహాయకుడిగా చేరి ఆత్రేయగారి మనసు దోచుకున్నారు. "వాగ్దానం, కలిమిలేములు కలసివుంటె కలదుసుఖం" వంటి అనేక చిత్రాలకు ఆరుద్రకు సహ రచయితగా ఉండి విజయం సాధించారు. వి.ఎస్. నారాయణ దర్శకత్వం వహించిన అనేక సినిమాలకు బొల్లిముంత వారే మాటలు రాశారు. అలాగే దర్శకుడు వి.మధుసూదనరావు చిత్రాలు ఎన్నింటికో సంభాషణలు రాశారు. ప్రజా నాయకుడు, మనుషులు మారాలి లాంటి సీరియస్ సినిమాలకే కాదు శారద, కళ్యాణమండపం, విచిత్రబంధం, మూగ మాటొస్తే లాంటి సెంటిమెంట్ ప్రధానమైన చిత్రాలకు కూడా 'మాటలు ముత్యాల మూటలు' అంటూ మాటలు అత్యఅద్భుతంగా రాశారు.

వీరు పురస్కారాల పరంపరలో భాగంగా 1985లో అరసం గుంటూరు జిల్లా శాఖ వారిచే 'కొండేపూడి సాహిత్య పురస్కారం' అందుకున్నారు. ఇంకా 'కాలం మారింది' సినిమా కు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం, 'నిమజ్జనం' సినిమాకు జాతీయ పురస్కారాన్ని అందుకొని ఆ పురస్కారాలకే వన్నె తెచ్చారు. తెనాలిలోని సాహితీమిత్రులు సాహితీ సంస్థ వారు శివరామకృష్ణ గారు జీవించి ఉన్నప్పుడే ఈ సాహితీ సవ్యసాచి పేరిట "బొల్లిముంత పౌండేషన్" తరఫున విశిష్ట వ్యక్తులకి పురస్కారాలు ప్రధానం చేస్తూ తెనాలి పట్టణానికి వన్నె తెస్తున్నారు. ఈ ఆనవాయితీని ఈరోజు కూడా కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ సాహితీ, సినీ కళామతల్లుల ముద్దుబిడ్డ తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి జీవితకాలం కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఆత్మబలంతో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్న ఈ మానవతామూర్తి 2005 జూన్ 7న సినీ సాహితి కళామతల్లుల పాదాల చెంతకు చేరారు.



పింగళి భాగ్యలక్ష్మి,
కాలమిస్టు, రచయిత్రి,
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
గుంటూరు, 9704725609

## ముందుచూపుతో అంబేడ్కర్ రాజ్యాంగ రచన

### అందువల్లే తెలంగాణ ఏర్పాటు సాధ్యం: వివేక్

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు ముందుచూపుతో అన్ని వర్గాలకు మేలు చేసేలా రాశారని బీజేపీ జాతీయ కోర్ కమిటీ సభ్యులు వివేక్ వెంకటస్వామి చెప్పారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చాలా గొప్ప మేధావి అని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కుటుంబ పాలన, అవినీతి పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని ఆరోపించారు.



ఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఆడిటోరియంలో కాన్స్టిట్యూషన్ డే కార్యక్రమంలో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. పాండిచ్చేరి మంత్రి సాయి జే శరవణంకుమార్.. వివేక్ వెంకటస్వామిని పూలమాలతో సత్కరించారు. రాజ్యాంగం రాసేటప్పుడే రాజకీయ నాయకులు సరిగ్గా ఉపయోగించు కోవాలని, లేకుంటే ఇబ్బందులు ఉంటాయని అనాడే అంబేద్కర్ చెప్పారని వివేక్ వెంకటస్వామి గుర్తు చేశారు. ఇచ్చిన ఏ హామీలను కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేద న్నారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని, తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం కోసమే ఏర్పడినట్లు ఉందన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే కేంద్రంలో బీజేపీ పార్టీ నడుస్తోందని చెప్పారు. కేంద్ర కేబినెట్ లోనూ బడుగు, బలహీన వర్గాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని తెలిపారు.

## వేరేమహిళతో ఉన్న కేసులో సిఐ రాజు సస్పెన్షన్

హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు): సీసీఎస్ సీఐ రాజు సస్పెండ్ అయ్యారు. రాజును సస్పెండ్ చేస్తూ సీపీ సీవి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. నవంబర్ 4న వేరే మహిళతో కారులో ఏకాంతంగా ఉండగా అతడి భార్య రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోగా.. ఘటనాస్థలికి వెళ్లిన కానిస్టేబుల్‌పై సీఐ దాడి చేశారు. కానిస్టేబుల్ ఫిర్యాదుతో పోలీసులు రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో రాజును సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. 2002 బ్యాచ్‌కు చెందిన రాజు హైదరాబాద్ సీసీఎస్ విభాగంలో పనిచేస్తున్నారు.

## ఎంఎంటిఆఎస్‌కు సహకరించని ప్రభుత్వం

### ప్రతి స్కీమ్ వెనకా స్కామ్ ఉంటోంది: బూర

యాదాద్రిభువనగిరి,నవంబర్26(ప్రజామంటలు): యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ నడిపితే ప్రజలకు ఎంతో మేలు జరిగేదని బిజెపినేత మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుణంగా రవాణా సౌకర్యం పెరగాలన్నారు. యాదాద్రికి వెళ్లే భక్తులకు ఎంఎంటిఎస్ రావాల్సి ఉందన్నారు. ఇప్పవరకు అది రాలేదంటే అది రాష్ట్ర ప్రభుత్వం



సహకారం లేకపోవడం వల్లనేనని చెప్పారు. భువనగిరిలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి స్కీమ్ వెనుక ఒక స్కామ్ ఉంటుందని బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు. భువనగిరి ఎంపీగా తాను చేసిన అభివృద్ధి..కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సహకారం వల్లనేనన్నారు. అభివృద్ధి విషయంలో బీజేపీకి భేదాలు లేవన్న ఆయన అందరిని సమానంగా చూస్తారని తెలిపారు. తాను టీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చింది తన భవిష్యత్తు కోసం కాదని... రాష్ట్ర భవిష్యత్తు గురించి చెప్పారు. రాష్ట్రంలో గడీల నియంతృత్వ పాలన విముక్తి కోసం పనిచేస్తానని, బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని బూరనర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు.

## సత్యేంద్ర జైన్ మరో వీడియో విడుదల

### వీడియోలో జైన్‌ను కలిసిన మాజీ జైలర్

### వీడియోలపై ప్రజలే తీర్పు ఇస్తారన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు): మనీల్యాండరింగ్ కేసులో జైలు జీవితం అనుభవిస్తున్న ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్‌కు చెందిన మరో వీడియోను విడుదలచేశారు. తీహార్ జైలులో ఉంటున్న ఆయన.. తన సెల్‌లోనే అతిథుల్ని కలిశారు. జైన్‌ను కలిసిన వారిలో సస్పెండ్ అయిన ఆ జైలు మాజీ సూపరింటెండెంట్ ఉన్నారు. సెప్టెంబర్ 12వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో జైన్ సెల్‌లో కొందరు ముచ్చట్లు పెట్టారు. దానికి సంబంధించిన 10 నిమిషాల వీడియోను రిలీజ్ చేశారు. జైలు సూపరింటెండెంట్ అజిత్ కుమార్.. జైన్ సెల్‌లోకి వచ్చిన తర్వాత .. అక్కడ ఉన్న కొందరు బయటకు వెళ్లారు. ఇటీవల సత్యేందర్‌కు చెందిన వీడియోలను వరుసగా రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. సెల్‌లోనే ఆయన మసాజ్ చేయించుకున్నారు. ఇక రుచికరమైన భోజనం, పండ్లు తీసుకుంటున్న వీడియోను కూడా రిలీజ్ చేశారు. వచ్చే నెలలో ఢిల్లీలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ, బీజేపీ మధ్య తీవ్ర పోటీ నడుస్తోంది. ఈ నేపథ్యంలో సత్యేందర్ వీడియోలను రిలీజ్ చేస్తున్నారు.ఢిల్లీలో బీజేపీ రిలీజ్ చేస్తున్న వీడియోలు, ఆప్ ప్రభుత్వం ఇచ్చిన 10 హామీలే ఢిల్లీ మున్సిపల్ ఎలక్షన్స్‌లో తీర్పు ఇస్తాయని సీఎం కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ రిలీజ్ చేస్తున్న వీడియోలకు ప్రజలే సమాధానం చెబుతారని చెప్పారు. లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియాను ఇరికించేందుకు కూడా బీజేపీ ప్రయత్నించినా అది సాధ్యం కాలేదని అన్నారు.సీబీఐ, ఈడీకి చెందిన 800 మంది సిబ్బంది 4 నెలలుగా వెతికినా సిసోడియాకు వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం కూడా దొరకలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇడి ఛార్జిషీట్

### 3వేల పేజీలతో కూడిన ఛార్జ్ షీట్ దాఖలు

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో సమీర్ మహేంద్రును ఏ1గా





పేర్కొంది. ఏ2, ఏ3, ఏ4, ఏ5గా 4 కంపెనీల పేర్లు చేర్చింది. రౌస్ అవెన్యూ కోర్టులో దాదాపు 3వేల పేజీలతో కూడిన ఛార్జ్ షీట్ సాఫ్ట్ కాపీతో కూడిన హార్డ్ డిస్క్ సహా డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించింది. ఇదే కేసులో ఇప్పటికే అరెస్టైన వారిపై కూడా త్వరలోనే సప్లిమెంటరీ ఛార్జ్ షీట్స్ దాఖలు చేయనున్నట్లు ఈడీ కోర్టుకు చెప్పింది. అనంతరం న్యాయమూర్తి కేసు విచారణను డిసెంబర్ 12కు వాయిదా వేశారు. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ కు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సెప్టెంబర్ 27న సమీర్ మహేంద్రును అరెస్ట్ చేసింది. లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన మరో నిందితుడు విజయ్ నాయర్ రెండ్రోజుల కస్టడీ ముగిసింది. దీంతో అధికారులు ఆయనను కోర్టులో హాజరు పరచారు. మనీలాండరింగ్?లో విజయ్ నాయర్ పాత్ర ఉందని కోర్టుకు వివరించారు. కస్టడీ ముగియడంతో సీబీఐ స్పెషల్ కోర్టు విజయ్ నాయర్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. కేసు తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది.

## మానేరు రివర్ ఫ్రంట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,నవంబర్26(ప్రజామంటలు): పర్యాటకంగా కరీం నగర్ అభివృద్ధికిచేస్తున్న పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి గంగుల కమలాకర్ అధికారులకు సూచించారు. భారత రాజ్యాంగ 73వ దినోత్సవం



సందర్భంగా బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు నాయకులు కరీంనగర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన అప్రోచ్ పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్,





డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ రావ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, కలెక్టర్ ఆర్వి కర్ణన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా

### మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ వెల్లడి

హైదరాబాద్,నవంబర్26(ప్రజామంటలు):తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తుందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్ నగర్ లోని సివిటాస్ అపార్ట్‌మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలను సమానంగా భావించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. కాలనీలోని యువకులు ప్రతి ఒక్కరూ ఓటరు నమోదులో పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సనత్ నగర్ మెయిన్ రోడ్ నుంచి అపార్ట్‌మెంట్ వరకు ఉన్న మంజూరైన సీసీ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. సనత్ నగర్ ఇండస్ట్రీ ప్రాంతం నుంచి బాలానగర్ సర్కిల్ వరకు అండర్ పాస్, ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ పనుల కోసం రూ. వంద



కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ మోహన్ రెడ్డి, ఈఈ ఇందిరా, హారికల్చర్ డీడీ శ్రీనివాస్, సీఐ ముత్తు యాదవ్, అపార్టుమెంట్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎప్పటికీ టీఆర్ఎస్‌దే అధికారం

### దేశం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటోంది

### బిజెపి నుంచి టిఆర్ఎస్‌లో చేరిన వారికి మంత్రి వేముల ఆహ్వానం

నిజామాబాద్,నవంబర్26(ప్రజామంటలు): దేశ వ్యాప్తంగా ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నటికైనా కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి, దేశానికి శ్రీరామ రక్ష అని మంత్రి వేముల స్పష్టం చేశారు. బాల్కొండ నియోజక వర్గంలోని తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ మండల సెక్రటరీ గడ్డం మోహన్ రెడ్డి శనివారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వాళ్లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో భాగం అయ్యేందుకు మోహన్ రెడ్డి, తదితరులు టీఆర్ఎస్‌లో చేరారని, టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాకారమవుతుందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, కుల వృత్తులకు



ప్రోత్సాహం వంటి సంక్షేమ కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు సంబురంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమలు, మున్సిపాలిటీల్లో కేటీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. దాంతో, అన్ని రంగాల్లో తెలంగాణ యావత్ దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం, కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజిరెడ్డి, బోనగిరి రమేష్, ఏనుగు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బూస్టర్ డోస్‌గా భారత్ బయోటెక్ చుక్కల మందు

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజామంటలు): కరోనా వ్యాధి నివారణకు భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన చుక్కల మందు టీకా ఇన్ కొవాక్ ను బూస్టర్ డోస్‌గా వినియోగించేందుకు డీజీసీఐ అత్యవసర అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. దీన్ని 'ఫైవ్ ఆర్మ్స్' బూస్టర్ డోస్‌గా వ్యవహరిస్తారు. ఇప్పటికే రెండు డోసుల కోవాగ్జిన్, కోవిషీల్డ్ టీకా తీసుకున్న వారు 6 నెలల తర్వాత బూస్టర్ డోస్‌గా ఈ చుక్కల మందు తీసుకోవచ్చు. భారత్‌లో 18 ఏళ్ల వయసు దాటిన వారు ఈ టీకా తీసుకునేందుకు డీజీసీఐ అనుమతి ఇచ్చింది.





## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

### పార్టీ శ్రేణులకు మంత్రి ఎర్రబెల్లి దిశానిర్దేశం

వరంగల్,నవంబర్26(ప్రజామంటలు): ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో టీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, బాధ్యులు ముందుండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. ప్రజలకు సేవ చేసేందుకు వీరంతా అందుబాటులో ఉండాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ బాధ్యులు, యువ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, కార్మిక, రైతు సోషల్ మీడియా నాయకులతో సమావేశం నిర్వహించారు. బూత్ కమిటీలను బలోపేతం చేయడంలో భాగంగా 150 మందికి ముగ్గురు ఇన్‌చార్జిలను నియమించాలని అందులో ఒకరు పార్టీ కార్యకర్త, మరొకరు మహిళ ఇంకొకరు యువత విభాగం నుంచి ఉండాలని



వెల్లడించారు. డిసెంబర్ 5వ తేదీ నాటికి ఈ బూత్ కమిటీల బాధ్యులను నియమిం చాలన్నారు.ఈ సందర్భంగా మండలాల వారీగా బూత్ కమిటీ కోఆర్డినేటర్లను నియమించారు.బూత్ కమిటీలలో సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ కమిటీని చేర్చ వద్దని పేరప్కొన్నారు. సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలను కమిటీల్లో వేయాలన్నారు. ప్రతి గ్రామానికి, ఇంటింటికీ వ్యక్తిగతంగా అందిన ప్రభుత్వ పథకాల జాబితా గ్రామ బాధ్యుల వద్ద ఉండాలని, అవసరం అయితే కర పత్రాలు ముద్రించి, పంపిణీ చేయాలన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో కెసిఆర్ పాలన

### గతంలో ఎన్నడూ లేనంతగా పురోగతి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వరంగల్,నవంబర్26(ప్రజామంటలు): స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆయన స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ బాటలు వేస్తున్నారని చెప్పారు. ఏటా నవంబర్ 26ను భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరిలోని తన నివాసంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.. బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఇదిలావుంటే తెలంగాణ ప్రజల మనసులో కేసీఆర్ తప్ప, ఎవరూ లేరని మహబూబాబాద్ టిఆర్ఎస్ ఎమ్ఎల్యే శంకర్ నాయక్ అన్నారు. కెసిఆర్ చేస్తున్న అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కష్టపడి సాధించు కున్న తెలంగాణను దేశంలోనే అభివృద్ధి సాధించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. దేశంలోనే సంక్షేమ రారాజుగా తెలంగాణ రాష్ట్రం ముందున్నని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ఉన్నారని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వేల కోట్లు ఆదాయాన్ని పెంచి ప్రజలకు సంక్షేమం ద్వారా అందిస్తోందని అన్నారు. సంపదను పెంచడంలోగానీ సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయడంలో గానీ కేసీఆర్‌కు ఎవరూ సాటి రారన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే విమర్శలు చేస్తున్నారని, అలంటి నేతలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

మంచినీళ్ల నుంచి మద్యం వరకు సిండికేటు రాజకీయాలు చేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీది, వారి హయాంలోనే నియోజకవర్గ ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయని మండిపడ్డారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించాడని అన్నారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో ప్రజలు కరంట్ కష్టాలు అనుభవించారని, కానీ తెలంగాణ ప్రభుత్వం 24గంటల కరంట్ ఇస్తూ వారి కష్టాలను కడతేర్చిందని అన్నారు. దేశంలో నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్న కేసీఆర్‌కు జనం నీరాజనం పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి

### సిద్దిపేటను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

సిద్దిపేట,నవంబరు 26(ప్రజామంటలు): రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాలకనుగుణంగా జిల్లాలోని మున్సిపాలిటీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను పూర్తిస్థాయిలో నిషేధం కోసం యత్నిస్తున్నామని అధికారులు అన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలనిస్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సమావేశంలో ఆయా మున్సిపాలిటీల్లో డిసెంబర్ చివరి నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ రహిత పట్టణాలుగా మార్చాలన్నారు. సిద్దిపేట మున్సిపల్ అభివృద్ధిలో రోల్ మోడల్‌గా ఉందన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇదే సమయంలో ఆయా మున్సిపాలిటీలు డిసెంబర్ తరువాత ప్లాస్టిక్‌ను పట్టణంలో నిషేధించినట్లు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ నిషేధంపై థార్డ్ పార్టీ ద్వారా విచారణ జరిపించి అవార్డులు ఇస్తామని తెలిపారు.



మున్సిపాలిటీల్లో వివిధ రకాల పన్నుల వసూళ్లలో అధికారులు లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు. సిద్దిపేట మున్సిపల్‌లో ప్రస్తుతం 60శాతం వసూల్లు జరిగాయని, నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మున్సిపాలిటీల్లో అక్రమ లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్) పథకాన్ని నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా దరఖాస్తులను స్వీకరించి క్రమబద్ధీకరణ పక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో తడి, పొడి చెత్త సేకరణ విషయంలో ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత గూర్చి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

## ఆపి రోటరీ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాలనియోజకవర్గానికి




చెందిన నిరుపేదలు 30 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా. సురేష్, జిల్లా ఆర్టీఏ మెంబర్ సుధాకర్ రావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, వంశీ, సీఐ కృష్ణ కుమార్, డా. విజయ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**మెట్ పల్లి నవంబర్ 26 (ప్రజామంటలు):** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ రచించిన రోజు పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో



ఆర్డిఓ వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రానవేని సుజాత సత్య నారాయణ, భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ లంక గంగాధర్, బంగారు కాళ్ళ కిషోర్, ఇంచార్జ్ కమిషనర్ రాజ్ కుమార్ మేనేజర్ మున్సిపల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ సేవలు అగణితం

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత ప్రజాస్వామ్యానికి అక్షరాభిషేకం చేసిన మహనీయులు బలహీనుల హక్కులకు పునాదులు వేసిన చిరస్మరణీయులు భారత రాజ్యాంగ రూపకర్త, బారిస్టర్, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్.



శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పిస్తూ భారత రాజ్యాంగం అనేది ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం. భారత రాజ్యాంగం దేశ గొప్పతనానికి ప్రతీక, దిక్సూచి లాంటిదని అని అన్నారు.



**జనగామ రోడ్డు డివైడర్ మధ్యలో కొనోకార్పస్ చెట్లను తొలగించాలని మున్సిపల్ చేర్పర్సన్ పోకల జమున కు సిపిఎం పట్టణ కమిటి శనివారం వినతి పత్రం అందజేశారు. పాల్గొన్న సంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్, కళ్యాణం కళ్యాణ్, పసులాది నరేష్, కె. వెంకటేష్ తదితరులు**

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**మెట్ పల్లి నవంబర్ 26 (ప్రజామంటలు)**: లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్ డిస్టిక్ గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కట్కం రాకేష్ ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ లో రోగులకు



అన్నదాన కార్యక్రమం చేశారు. ఉదయం ఉచిత డయాబెటిక్ టెస్టు చేశారు అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ ఆదివారం రోజున చైతన్య నగర్ లోని వాసవి పాత హైస్కూల్లో ఆవరణలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో జనరల్ ఫిజిషియన్, ఎముకల కీళ్ల వ్యాధులకు, దత్త సమస్య, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులపై ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడమైనది. పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ కట్కం రాకేశ్, క్లబ్ సెక్రటరీ లయన్ ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి లయన్ ఇందూర్ రాకేష్, మహాజన్ శివకుమార్, దొంతుల పవన్ కుమార్, కోటగిరి తిరుమల చారి, నర్సింగారావు, దొంతుల ఆంజనేయులు అల్రౌండర్ గంగాధర్, లయన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం

**కొడిమ్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈరోజు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా కొడిమ్యాల మండకేంద్రంలో మా ఆరాధ్య దైవం దేవుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం కోడిమ్యాల మండల ప్రెసిడెంట్ గుండు రాజ్ కుమార్ పూలమాలవేసి నివాళులు



అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంగం కొడిమ్యాల మండల అధ్యక్షుడు గుండు రాజ్ కుమార్ మరియు, డెమొక్రటిక్ యూంగ్ అడ్వకేట్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గుడి కందుల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎలాగుర్తి జాన్సన్, పిఏసిగఏస్ డైరెక్టర్ పర్లపెల్లి ఆనందం, టిఏఎస్ ఉపాధ్యక్షులు బొక్కెన కృష్ణ కుమార్, ఈదురీ మహేష్, సంయుక్త కార్యదర్శి కడకుండ్ల అంజయ్య, కట్ల స్వామి, భాస్కర్, నరేష్, శంకర్, రాజు, పర్లపెల్లి వినోద్, బొడ్డు ప్రవీణ్ , ఎలాగుర్తి రమేష్, రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ పాలెప్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రై లి. ఆధ్వర్యంలో

## పాలెపు బుచ్చమ్మ , మాస్టర్ ప్రథమ్ మెమోరియల్ స్కాలర్ షిప్‌ల ప్రదానం

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** డాక్టర్ పాలెప్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రై లి. ఆధ్వర్యంలో... పాలెపు బుచ్చమ్మ అండ్ మాస్టర్ ప్రథమ్ మెమోరియల్ స్కాలర్ షిప్ ల ప్రదానం కార్యక్రమం శనివారం సాయంత్రం పొలాస వ్యవసాయ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.పాలెప్ హన్మంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ , అసోసియెట్ డీన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్, ఇంజనీరింగ్ తదితర విద్యల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో పాటుగా, ఆర్థికంగా వెనుకబడిన 30 మంది విద్యార్థులకు డాక్టర్ పాలెప్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...మూడవ సంవత్సరం పాలెపు బుచ్చమ్మ %ఆ% మాస్టర్ ప్రథమ్ మెమోరియల్ స్కాలర్ షిప్ లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.పాలెప్ హన్మంతరావుకు అభినందనలు తెలిపారు.ప్రతి ఒక్కరు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి తమకు ఉన్నంతలో ఇతరులకు సహాయం చేయాలని అన్నారు. విద్యార్థులు తాము ఎన్నుకున్న రంగములోనే ప్రతిభ కనబరచి తమ పరిసరాల వారికి అవగాహన కల్పించాలని కో రారు. కుల, మతాలకు అతీతముగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ ఫౌండర్ డా. పాలెప్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు విజయం సాధించిన వారి జీవిత కథల నేపథ్యంతో విద్యార్థులకు స్ఫూర్తి దాయక సందేశంను వినిపించారు. ఈ కార్యక్రమం లో అసోసియేట్ డీన్ డా " ఎస్. నరేందర్ రెడ్డి, తో పాటు కళాశాల అధ్యాపక బృందం డా " గౌరీశంకర్, డా. శ్రావణ్



కుమార్, డా. మహేష్ రెడ్డి, డా. పద్మిని విజయ్ కుమార్ దంపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇటలీలో యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి

- **తమ కుమారుడి డెత్ మిస్టరీని చేధించండి**
- **కన్నీరుమున్నీరవుతున్న ప్యారెంట్స్**
- **22 రోజులకు ఇంటికి వచ్చిన డెడ్ బాడీ**

**సికింద్రాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** హయ్యర్ స్టడీస్ కోసం ఇటలీ కి వెళ్ళిన సిటీకి చెందిన ఓ యువకుడు అక్కడ అనుమానస్పద స్థితిలో మరణించగా, 22 రోజుల తర్వాత డెడ్ బాడీ ఇంటికి వచ్చిన ఉదంతం ఇది..వివరాలు ఇలా ఉన్నాయి. పద్మారావునగర్ లోని బంజారా అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగి పత్తిపాటి రామచంద్రుడు , రాజేశ్వరీలకు ఇద్దరు సంతానం . కుమారుడు పి.వెంకటసాయి ఉదయ్ కుమార్ (28), కూతురు రమ్య. ఉన్నత చదువుల కోసం ఉదయ్ కుమార్ 2018 లో ఇటలీ కి వెళ్ళి యూనివర్శిటీ ఆఫ్ స్పీయెంజాలో ఇంజనీరింగ్ లో ఎం.ఎస్ పూర్తి చేశారు. 2020 లో సిటీకి తిరిగి వచ్చిన ఉదయ్ కరోనా పాండమిక్ కారణంగా గ్యాప్ తీసుకొని తిరిగి 2021 లో హయ్యర్ స్టడీస్ కోసం ఇటలీ లోని రోమ్ నగరానికి వెళ్లాడు. ఈ క్రమంలో ఈనెల 4వ తేదీన ఉదయ్ కుమార్ చనిపోయాడని అంటూ ఇక్కడి ప్యారెంట్స్ కు ఈ మెయిల్ వచ్చింది. దిగ్భ్రాంతి చెందిన ప్యారెంట్స్ అతడి రూమ్ మెట్స్ కు ఫోన్ లో సంప్రదించగా నిజమే నని చెప్పారు. ఉదయ్ డెడ్ బాడిని త్వరగా రప్పించాలని వేడుకుంటూ ప్యారెంట్స్ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కు మొరపెట్టుకోగా, మంత్రి స్పందించి, ఢిల్లీలోని ఇటలీ ఎంబసీ అధికారులతో, అటు కేంద్ర హెూం శాఖ అధికారులతో మాట్లాడి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం పద్మారావునగర్ లోని ఇంటికి చేరుకున్న కుమారుడి డెడ్ బాడీ చూసి ప్యారెంట్స్ తో పాటు చెల్లెలు రమ్య బోరున రోదించడం అందరిని కలచివేసింది. ఉదయ్ కుమార్ అంత్యక్రియలను లోయర్ టాంక్ బండ్ లోని





గోశాల సమీపంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి, తమ కుమారుడి మరణం మిస్టరీని చేధించి, నిందితులను శిక్షించాలని, తమకు న్యాయం చేయాలని ఉదయ్ ప్యారెంట్స్ కోరుతున్నారు. పద్మారావునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి బాల్ రెడ్డి, కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి , నాయకులు నామాల ప్రేమ్ కుమార్, ఎండీ.అబ్బాస్, నాగభూషణం, కుషాల్, సాయి నిఖిల్, సతీష్, లు ఉదయ్ కుమార్ డెడ్ బాడీని సందర్శించి, నివాళులు అర్పించారు.

### అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**చిగురుమామిడి నవంబర్ 26 ( ప్రజా మంటలు):** భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అక్షర ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యములో నిర్వహించగా ఫౌండేషన్ ఛైర్మెన్, స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అధ్యక్షత వహించారు. సందర్భంగా డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ చిత్ర పటంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని భారత రాజ్యాంగ్యాన్ని రచించిన ఘనుడు. దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి 14 రకాల పట్టాను పొంది, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారన్నారు. విద్యార్థులు అంబెద్కర్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎస్సై దాస సుధాకర్ మాట్లాడుతూ పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సమ న్యాయం, విశ్వాసము, ధర్మము, కూడిన స్వేచ్ఛ స్వతంత్రమును రాజ్యాంగం ద్వారా అందించారు. సమాజములో అణగారిన వర్గాలకు, మహిళలకు రిజర్వేషన్ అవకాశం కల్పించారన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అక్షర ఫౌండేషన్ వారి సహకారముతో నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేసాగారు. ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, ఎంపీడీవో మామిడిపల్లి నర్సయ్య, రిటైర్డ్ ఆర్డీవో టి. ఈశ్వరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు సాంబారి కొమురయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్



జగన్మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య, దళిత సంఘ నాయకులు బోయిని అశోక్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు వంతడుపుల దిలీప్ కుమార్, గౌడ సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్, బోయిని వంశీకృష్ణ, పోటు మల్లారెడ్డి, చిట్టెల సతీష్ కుమార్, రాకం అనిల్, బోయిని ప్రశాంత్, పిల్లి తిరుపతి పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు, సవరణలు

- **17 ఏండ్ల వారి నుంచి కూడ దరఖాస్తుల స్వీకరణ**
- **వారికి 18 ఏండ్లు నిండిన వెంటనే ఆటోమెటిక్ గా ఓటు హక్కు**
- **రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**

**సికింద్రాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, ఆధార్ లింకేజీ ల కోసం రాష్ట్రంలో శని, ఆదివారాల్లో ప్రత్యేకంగా పోలింగ్ బూత్ ల వారీగా ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీహెచ్ఎమ్సీ కమిషనర్ లోకేశ్ కుమార్ తో కలసి పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీ లో ఏర్పాటు చేసిన బూత్ లేవల్ అధికారి (బీఎల్వో) శిభిరాన్ని సందర్శించి, కొత్త ఓటర్ల నమోదు, తదితర ప్రక్రియలపై సిబ్బందిని ఆరా తీశారు. ఈసందర్భంగా వికాస్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ.... 18 ఏండ్లు నిండిన వారితో పాటు 17 ఏండ్లు పూర్తి అయిన వారి నుంచి కూడ ఓటు హక్కు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, వారికి 18 ఏండ్ల వయస్సు రాగానే ఆటోమెటిక్ గా వారికి ఓటు హక్కు వస్తుందన్నారు. ఈనెల 26, 27 తేదిలతో పాటు వచ్చే నెల



3, 4 తేదిల్లో కూడ రాష్ట్రంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ వివరాలు సరిచూసుకోవడంతో పాటు అర్హత కలిగిన కొత్త ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట జీహెచ్ఎమ్సీ కమిషనర్ లోకేశ్ కుమార్, డిప్యూటి కమిషనర్ ముకుంద రెడ్డి, ఏఎంసీ దయానంద్, డీఈ శ్రీనివాస్, బల్దియా అధికారులు ఏసూరి గోవింద్ రాజు, ప్రసాద్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**మల్లాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం ఇంట్లో ఉన్న



వస్తువులు బట్టలు, డబ్బులు ఖరీదన్న వస్తువులు అన్ని బూడిదైపోయినాయి అని కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. అనాధలైన కుటుంబం వేములవాడ భూమయ్య భార్య రేఖ వీళ్లకు ముగ్గురు పిల్లలు బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లిన భూమయ్య వీళ్ళను ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**మల్లాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** నిస్సహాయులైన కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయం. నిరుపేద కుటుంబాలకు అండగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్, మెట్ పల్లి. మల్లాపూర్ మండలం వాల్గొండ



గ్రామంలో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. వేములవాడ భూమన్న ఇల్లు కాలిపోవడంతో వారికి బెడ్ షీట్స్ షెటర్స్ స్టీల్ సామాన్ నిత్యావసర సరుకులు అందజేశారు. విషయం తెలుసుకున్న ట్రస్ట్ వారు ఆ కుటుంబాలను పరామర్శించి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చి 25 కేజీల బియ్యం మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుప్పట్లు షెటర్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, వంశీ, వసు, నాయకులు రాజన్న, నరేష్ రెడ్డి, బాలరాజ్, రఫీ రాజేందర్ తదితరులు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, సిద్ధ బాలరాజ్, పెద్దిరెడ్డి లక్ష్మీనరసయ్య, జమాల్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

### భూ పోరాటాలకు మద్దతు తెలిపిన చాడ వెంకటరెడ్డి

**ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్వే నంబర్ 774లో ప్రభుత్వ భూమి ఆరు ఎకరాల నుండి 8 ఎకరాల వరకు



ఉంటుందని ఊర చెరువు శిఖం భూమి ప్రభుత్వ భూమిగా గతంలో గుర్తించారని ప్రభుత్వ భూమి పేద ప్రజల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఇప్పించుటకు ప్రజలు చేస్తున్న పోరాటాలకు సిపిఐ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ పేద ప్రజలు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

### భూమిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సైదాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** బూడిదపల్లి సోమవారం గ్రామంలో వెన్నెల మహిళ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ వారి సహకారం



తో మహిళల కి మరియు అడాలసెంట్ పిల్లలకి ఇంటర్ జనరేషన్ డైలాగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రస్తుత సమాజంలో తల్లి తండ్రులకి, పిల్లలకి మధ్య వున్న జనరేషన్ అంతరాల గురించి చర్చిస్తూ, పిల్లలు ఎదుర్కుంటున్న సమస్యల గురించి-వాటి పరిష్కారానికి గల ఆలోచనల విధానాల గురించి భూమిక ప్రతినిధి ఆశలత మాట్లాడటం జరిగినది. ఇందులో ఫెడరేషన్ అధ్యక్షురాలు భారతి, భూమిక కో - ఆర్డినేటర్ లు వాసవి, భాగ్యలక్ష్మి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు శారద, హైమవతి మహిళలు పాల్గొన్నారు.

### కస్తూర్బాలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

**గొల్లపెల్లి నవంబర్ 26 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు శనివారం భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు భారత రాజ్యాంగం- ప్రాథమిక హక్కులు అనే అంశంపై ఉపన్యాస



పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతులు ధనలక్ష్మి పదవ తరగతి, భావన ఏడవ తరగతి, శివాని ఆరవ తరగతి విద్యార్థులకు భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించిన నవంబర్ 26 రాజ్యాంగం ఆమోదించిన రోజును అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పద్మ, పాల్గొన్నారు.

## సైదాపూర్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం

**సైదాపూర్ నవంబర్ 26 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల కేంద్రంలో మాల మహానాడు అధ్వర్యంలో



డా. బీ.ఆర్ అంబేత్కర్ రచించిన భారత రాజ్యాంగ దినోత్సవం భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న మన భారత రాజ్యాంగం ఆమోదించిన రోజును పురస్కరించుకొని డా. బీ.ఆర్ అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండల అధ్యక్షులు శ్రీ గొల్లపల్లి శ్రీనివాస్, దొంత సుధాకర్, బూడిద రాజు, గొల్లపల్లి కనకయ్య, కొడం సురేష్, ఎర్ల శ్రీనివాస్, బోనగిరి అనిల్, వెన్నమల్ల అఖిల్ పృధ్వీరాజ్, దాసరి సందీప్, రాగుల వెంకటయ్య, గూడ అభినవ్, గుజ్జిగ గోపి పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రజామంటలు):** అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం చాలా గొప్పదని ప్రతి ఒక్క పౌరుడు తప్పనిసరిగా విధిగా రాజ్యాంగాన్ని చదివి అవగాహన కల్పించుకోవాలని హక్కులు,అధికారాలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గొర్రె మహేందర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు



అంబాల ఆనంద్ ప్రధాన కార్యదర్శి మేకల చేరాలు ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల రవీందర్ మండల ఉపాధ్యక్షులు అంబాల ఆర్య రాజు గ్రామ అధ్యక్షుడు అంబాల సుమన్, గ్రామ ఉపాధ్యక్షుడు బొంకూరి యాదగిరి, జయంతి ఉత్సవాల కమిటీ మాజీ అధ్యక్షుడు అంబాల కార్తీక్ మరియు అంబాల ప్రశాంత్ అంబాల స్వామి, లక్ష్మణ్, రేణిగుంట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

**అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్**

**జనగామ నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగంపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని జనగామ అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివ శంకర్ ఆధ్వర్యంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ సీఐ శ్రీనివాస్ హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒకరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కరీయులు, జర్నలిస్టులు కాసాని ఉపేందర్, బండి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల ఆశీష్, మచ్చ కుమార్, మణి కుమార్, కొల్లూరి జోయేల్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ చేసి, 9తెలంగాణ బిఎన్ ఎన్సీసీ కరీంనగర్ వార్షిక ట్రైనింగ్ క్యాంప్ 2 ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న ప్రిన్సిపాల్ అశోక్, కౌన్సిలర్ తోట మల్లీకార్జున్, నాయకులు కూతురు శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు

## అంబేద్కర్ కృషితోనే భారత రాజ్యాంగం

**పట్టణ బిజెపి దళితమోర్చా అధ్యక్షులు నక్క జీవన్**

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** ఎందరో స్వాతంత్ర్య పోరాటాల ఫలితంగా భారతావానికి కరదీపిక లాంటి రాజ్యాంగం లభించిందని పట్టణ దళితమోర్చా అద్యక్షులు నక్క జీవన్ అన్నారు. శనివారం భారత రాజ్యాంగ



దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీనగర్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ.... కోట్లాదిమంది దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వాతంత్ర ఆనంతరం అనేక దేశాల రాజ్యాంగాలను చదివి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడన్నారు. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పిడనకు గురైన వర్గాలన్నింటికి అనుగుణంగా రాజ్యాంగం రచించడం అంబేద్కర్ కు కష్టమైన రెండేండ్ల శ్రమతో అద్భుత భారత రాజ్యాంగం రచించాడని కొనియాడారు. భిన్నత్వంలో సమ్మేళతమైన దేశానికి రాజ్యాంగం రూపొందించడంలో అంబేద్కర్ ఎంతో శ్రమించాడని నక్క జీవన్ కొనియాడారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు కంట జస్వంత్, హరికిరణ్, చంద్రశేఖర్, నక్క వినీత్, రాహుల్, స్వామి, నక్క లక్ష్మణ్, 12 వార్డ్ యూత్ సభ్యులు ఉన్నారు.

# పానుగంటి రామమూర్తి రచించిన తొలి కవితాసంపుటి

- “మనిషై పుట్టాలని” గురించి
- కాళోజీ సాహిత్య పురస్కార గ్రహీత కవి చరిత్ర పరిశోధకులు
- శ్రీ శ్రీరామోజు హరగోపాల్ సమీక్ష
- నిజంగా మనిషే మనిషై పుట్టాలె

ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్కరు తమను తాము వ్యక్తం చేసుకునే సాధనంగా కవిత్వాన్ని స్వీకరిస్తరు. తామున్న సమాజాన్ని గమనించి, సామాజిక పరిణామాల్ని పరిగణించి, తామేర్పరచుకున్న ప్రాపంచిక దృక్పథాన్ని తమ కవితావస్తువుగా ఎన్నుకుంటరు. తగిన కవితాశిల్పాన్ని మలచుకుంటరు. వారే వర్తమానకవులౌతరు. తమ కవిత్వాన్ని ఉద్యమంగా తీర్చిదిద్దుకుంటరు. కవిత్వరచనకు కావలసిన పదసంపద సమాజం నుంచే కూడబెట్టుకుంటరు. సర్వతోముఖ దిగ్దర్శనం చేస్తరు. వారి కవిత్వం పదికాలాలపాటు పదుగురినోట పలుకుతుంది. మానవ ‘జీవనానుభూతుల్ని ఆత్మీయంగా మలచుకున్నడు గనుక మనిషై పుట్టాలని తపన పడుతున్నడు రామమూర్తి అంటరు నందిని సిధారెడ్డి’. కవికి మనిషై పుట్టాలని అనిపించిందంటే తానున్న మానవలోకం అత్యంత మోహనంగా ఉండాలె. అట్లని కష్టాలు లేని లోకమా, మనుషులుగా ప్రవర్తించని సాటి మనుషులు లేరనా? ఉన్న మనుషులు మనుషులుగా లేరని నిజమైన మనుషులుగా పుట్టాలని ఆకాంక్షిస్తున్నడు కవి.



‘సంపద రాసులు పోసిన కాంక్రీటు అడివి ప్రతి బ్రతుకు చిత్రం
ఓ పంచతంత్ర కథ రెక్కలు తెగిన గ్రామీణ వలస పక్షులు
వాలిన మాయాద్వీప వృక్షం అనుబంధాల శిథిలాలపై వెలసిన సౌధం జనం నిత్యం నరకం అనుభవిస్తోన్న భూలోక స్వర్గం, నగరం’ అని

తెలిసిన జ్ఞాని ఈ కవి. ఇది నగర పంచతంత్రకథ కూడా. సాహిత్యాన్ని ప్రయోగశీలంతో రచిస్తున్న కవులలో ఒకరు పానుగంటి రామమూర్తి అంటరు డా.లింగంపల్లి రామచంద్రగారు. నవ్యత కొరకు ప్రతి కవితను తొమ్మిది పంక్తులలో రూపకల్పన చేసిండీ కవి. అభివ్యక్తికి తగిన రూపాన్ని ఎన్నుకోవడంలో కవి ప్రతిభా వ్యుత్పత్తులు వ్యక్తమౌతయి.

‘నేల నొసటిపై కాలం రాసుకున్న డైరీ’

అనడం వెనక కవికి గొప్ప చారిత్రక అవగాహన ఉందని తెలుస్తున్నది. »%Like environment evokes like cultural responses%µ అంటారు స్టెవార్డ్ అనే చరిత్రకారుడు. నేల అంటే వ్యవసాయం చుట్టు అల్లుకున్న శ్రమజీవన సంస్కృతి మనది. మనం ఉన్నచోట మన జీవనవిధానం, పండుగలు, కళలు, విశ్వాసాలు అన్నీ వ్యవసాయంతోనే ముడిపడివుంటయి.

**‘జీవితాన్ని పండించుకొని పండిపోయిన ఫలాలు మనుషులు మునిమనుమల**
అంకురాలతో అల్లుకపోయిన తీగచెట్లు’

మనుషుల భవిష్యత్తు వారి వారసులే. అనూచానంగా కొన సాగుతున్న మానవసంతతికి తాము నిర్మించుకున్న సమాజమే ఆవాసం. ఎన్నివేలయేండ్ల నుంచి మానవప్రవాహం సజీవచైతన్యంతో తొణికిసలాడుతున్నదో. మనిషి ఆత్మకథలోని కొటేషన్ ఈ కవిత.

**‘నాగరికతకు నడకలు నేర్పి పుట్టెడు సంతానాన్ని**
**పట్నం పంపిన పెద్దముత్తైదువ పల్లె బ్రతుకబోయిన బిడ్డలకు**
**ఆకలితీరుస్తున్న అన్నపూర్ణ’.....**

పురామానవులు గుట్టలు,అడవులనే స్వర్గాలు వదిలి, మైదానాల మీద పరచుకొనిపోయింద్రు. నాగరికత మారుతున్నకొద్దీ, పల్లెల నుంచి వలసలు పోయిన తనపిల్లలకు గ్రాసం పంపేది పల్లెనే. పల్లెవాసులే ఈ దేశమూలవాసులు. ఊరుమ్మడి జీవితాలు, ఏకాంత ద్వీపవాసాలుగా మారిపోయినయి. మనిషి బతుకు మూడుదశల్లో ఉంటుందని బాల్యం ‘బహుదూరపు బాటసారికి/మొట్టమొదటి మజిలీ’ అని, యవ్వనం ‘ప్రేమతో విశ్వాన్ని/వశం చేసుకునే రాగ రసబంధం’ అని, వార్ధక్యం ‘మహాయుద్ధం తర్వాత/విశ్రమించిన వీరత్వం’ అని మూడుకవితల్లో కవి వర్ణించిన తీరు చాలా బాగుంది. మతం వర్తమానచరిత్ర. సమస్య కూడా. విశ్వాసం మీద నిర్మించే పోటీ సౌధం మతం. మతం పేరుతో ఛాందసులౌతున్నవారు, మూఢత్వాన్ని గాఢంగా నమ్ముతున్నవారు, మనుషులు గుంపులుకట్టి చీలిపోతున్న హృదయవిదారక సంఘటనలు భయపెడ్తున్నయి.




అందుకే కవి రామమూర్తి

**‘విశ్వమంతా నిండిన విశ్వాసం మనుషుల మధ్య**
**నిర్మించిన అదృశ్య కుడ్యం మతం**

మానవతా పరిమళం వెదజల్లేదెప్పుడో’నని వేదనపడ్తున్నడు.

‘మతం మత్తుమందు, మతం నల్లమందువంటిది’ అన్నవారెందరో.

మతం లేకపోతే మనుషులేమైవుండేవారు అనేవారున్నరు. ఏ మతం కాని ఒకానొక తాత్వికతే. దానికదే సంపూర్ణం కాలేదు. నిరంతరం మానవుని జిజ్ఞాస పెరిగిపోతూనే వుంది. కాలం కాసారంలో తామరలై విరబూయాల్సిన మానవుని మేధోపరికల్పనలు ‘కాలుష్యాలై’ సమస్త ప్రపంచాన్ని కుళ్ళబొడుస్తున్నయి.

**‘జీవి చుట్టూరా**
**నిండి ఉన్న రక్షక వ్యవస్థ**
**..................**
**కాలుష్యకాసారమై నిండుకుంటే**
**మొక్కలు కన్నీరుపెడుతాయి**
**పూవులు అగ్నిప్రవేశం చేస్తాయి’ అని హెచ్చరిస్తున్నడు కవి.**
**చరిత్ర శీర్షికన రాసిన కవితలో కవి,**

‘మనిషి నడిచిన నిన్నటి పాదముద్ర, జయాన్నీ, అపజయాన్నీ జయాన్నీ, అపజయాన్నీ శాఖోపశాఖలుగా నెత్తిన మోస్తున్న ఊడలమర్రి’ చరిత్ర అంటున్నడు. ఈ క్షణం వరకు గతమైన క్షణం కూడా చరిత్రే. సంపూర్ణంగా మనిషి గతితార్కిక గమనం. కాలగమనంలో ఎప్పటికప్పుడు కొత్తగా పేరుకునే లావా ఇది. మానవుల గతానుభవాల సంకలనం చరిత్ర. మనిషి పాదముద్ర చరిత్ర. కవి రామమూర్తి ప్రస్తుత సామాజిక జీవనం నుంచి అనేక అంశాలను వస్తువులుగా తీసుకుని కవితలుగా రచించారు. పల్లెబతుకులు, నాగరిక జీవితాల నడుమ మార్కెట్ మాయాజాలం చేస్తున్న విధ్వంసంలో అపార్టుమెంటు కల్చర్ సదుపాయమా, శాపమా? కవి ఈ సాంస్కృతిక పరిణామాలను కాగితంపూల వాసనలంటడు. అన్నీకొని తెచ్చుకున్న సౌకర్యాలు ఎట్టుడు నగలు. ఎందరెందరు కవిత్వాన్ని నిర్వచించారు కవిత్వమనగానే ‘మనస్సు పుష్పమై వికసించిన/ పరిమళం కవిత్వం/కాలాన్ని గడియారమై/కొలుస్తున్న జీవితం....అక్షరమై అనంతమై వ్యాపించే ఊహాశిల్పం’ అని రామమూర్తి కొత్తనిర్వ చనమిస్తున్నడు. ఈ కవితాసంకలనం ద్వారా అనంతాక్షరమై విస్తరిస్తున్నడు పానుగంటి రామమూర్తి కవి. విస్తారమైన కవిత్వం రావాలి తన నుంచి.

**శ్రీరామోజు హరగోపాల్, 9949498698**

# సనత్ నగర్ కాంగ్రెస్‌కు షాక్....

- కాంగ్రెస్ కు నేతల మూకుమ్మడి రాజీనామా
- త్వరలో మర్రి నాయకత్వంలో బీజేపీ లో చేరతామని ప్రకటన
- రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే పార్టీ నాశనం

**సికింద్రాబాద్ నవంబర్ 26 ( ప్రజామంటలు):** పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే నేడు తెలంగాణ లో కాంగ్రెస్ కు ఈ దుస్థితి దాపురించిందని సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. తాము కూడ కాంగ్రెస్ కు గుడ్ బై చెబుతున్నామని, త్వరలో మాజీమంత్రి మర్రి శశిధర్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈమేరకు పద్మారావునగర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో బన్సీలాల్ పేట కు చెందిన 20 మంది నాయకులు, కార్యకర్తలు బేగంపేట లోని కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్ళి మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో దశాబ్దాల తరబడిగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు కనీసం గౌరవం ఇవ్వకుండా, వారిని గోడకేసి కొడుతా...హోంగార్డులంటూ అహంకార మాటలతో రేవంత్ రెడ్డి పార్టీని బజారును పడేశారని అన్నారు. తమ నేత మర్రి శశిధర్ రెడ్డి నాయకత్వంలో త్వరలో బీజేపీలో చేరుతామని వారు పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో సనత్ నగర్ లో బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి



భారీ మెజార్టీతో విజయం సాధించడం నల్లేరుపైనడకనే అని ధీమా వ్యక్తం చేశారు. అధికార మదం, అక్రమ సొమ్ముతో అహంకారంతో ఊగిపోతున్న టీఆర్ఎస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజల చేతిలో ఘోర పరాభావం తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డె సురేశ్, సగత్ వాళ్ వంశీ, విజయ్ కుమార్‌బీ కృష్ణవేణి, రాజీవ్ దేశ్ పాండే, మంచాల గోపి, చంద్రపాల్ రెడ్డి, బొజ్జ నర్సింగ్ రావు, మరియా, నగేశ్ రెడ్డి, బాబురావు, గుండ్రం మల్లేశ్, నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ ఆనంద్, అనిత, మాధవి, పార్వీ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేస్తున్న విద్యార్థినిలు

- అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాలకవర్గం
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు గొల్లపల్లి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆదర్శ పాఠశాల కేజీబీవీ పాఠశాలలో నాస్తిక సామాజిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు దేశాన్ని ముఖ్యంగా అన్ని వర్గాల అభ్యున్నత కోసం అంబేద్కర్ చేసిన సేవలను రాజ్యాంగ లక్ష్యాల లక్ష్యాలు దాన్ని ప్రాధాన్యంగా గూర్చి వక్తలు కొనియాడారు. కాగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నమూనా ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థి నాయకులను ఎన్నుకునేందుకు విద్యార్థులు ఓటు వేశారు ఈ ప్రక్రియలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు కేజీబీవీ పాఠశాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు అనే అంశంపై వ్యాస రచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఆయా కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమాండ్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు బొల్లం





రమేష్, మార్కెట్ సూపర్వైజర్ వెంకట నరసయ్య, డివో సురేందర్, మార్కెట్ డైరెక్టర్ నాయకులు పాల్గొన్నారు.

**రాఘవపట్నం వాసి, శ్రీపతుల నారాయణ**

## హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో మృతి

**గొల్లపల్లి నవంబర్ 26 (ప్రజామంటలు):** రాఘవపట్నం గ్రామానికి చెందిన శ్రీపతుల నారాయణ, 57 సంవత్సరాలు అనునతడు తేదీ 20 సాయంత్రం నాలుగు గంటలకు రాఘవపట్నం నుండి గొల్లపల్లికి తన యొక్క హీరో



స్పెండర్ బండి మీద తన భార్యను వెనకాల ఎక్కించుకొని వెళుతుండగా మార్గమధ్యలో గొల్లపల్లి శివారుకు చేరుకునేసరికి అబ్బాపూర్ గ్రామానికి చెందిన బొల్లం రాజకుమార్, 21 సంవత్సరాలు అనునతడు తన యొక్క మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ నారాయణ బండికి ఎదురుగా ఢీకొని నారాయణకు మరియు అతని భార్యకు తీవ్రమైన రక్త గాయాలు అయినాయి.. వారిని చికిత్స గురించి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేపిస్తుండగా ఈరోజు ఉదయం 8:35 గంటలకు నారాయణ నిమ్స్ ఆసుపత్రి హైదరాబాదులో మరణించినాడని తన చిన్న కుమారుడు లక్ష్మణ్ యొక్క వాంగ్మూలం తీసుకొని కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## జగిత్యాల జిల్లా మేదరి సంఘం ఎన్నికలు

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మేదరి సంఘం ఎన్నికలు నవంబర్ 27వ తేదీన ఆదివారం జగిత్యాల లోని ఎస్ వి ఎల్ ఆర్ గార్డెన్ లో జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పులి రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి మండల కౌన్సిల్ సభ్యులు ఈ ఎన్నికలకు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని వారికి పోటీ చేసే అవకాశం ఉంటుందని పులి రాజన్న వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష ఎన్నికలు అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ప్రచార కార్యదర్శి, మరియు కోశాధికారి పదవులకు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల అధికారులుగా సైబ కుమార్ పిల్లి సాయిలు వీర హరి కుమారులు వ్యవహరిస్తారు. అలాగే రాష్ట్ర కమిటీ తరఫున ఎన్నికల పరిశీలకులుగా జర్నీ గల శ్రీనివాస్ కొంటూ ముకుందం హాజరవుతారని తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం ఎన్నికల ప్రధాన అధికారి రాజన్న తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.



భీమదేవరపల్లి మండలంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంగల రామచంద్రారెడ్డి, సిపిఐ నాయకులు గొర్రె బాబు, రమేష్, పిట్టల రమేష్ లను ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ముందస్తు చేశారు. అరెస్టులతో భూపోరాటాలను ఆపలేరని సిపిఐ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

## రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావుకు నివాళులు

**సిటీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా టింబర్ సామిల్స్ మూసివేత**

**స్టేట్ టింబర్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ పి. గోపికృష్ణ**

**సికింద్రాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** ఇటీవల హత్యకు గురైన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు కు సిటీ టింబర్ డిపో సామిల్స్ అసోసియేషన్ నాయకులు శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. గ్రేటర్ సిటీ టింబర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూబోయిగూడ లో



నిర్వహించిన కార్యక్రమంలో సిటీకి చెందిన పలువురు ఫారెస్ట్ అధికారులతో కలసి రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రీనివాసరావుకు నివాళులు అర్పించారు. ఎఫ్.ఆర్.వో శ్రీనివాసరావు హత్యకు నిరసనగా, సంతాప సూచకంగా సిటీతో పాటు రాష్ట్రంలోని మొత్తం 2800 టింబర్ సామిల్స్ ను శనివారం మూసివేసి, బంద్ పాటించినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. స్టేట్ టింబర్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ పి.గోపికృష్ణ మాట్లాడుతూ... ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదన్నారు. సకాలంలో స్పందించిన సీఎం కేసీఆర్ ఎఫ్.ఆర్.వో కుటుంబానికి అండగా నిలవడం పట్ల సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. తమ అసోసియేషన్ ఎల్లవేళలా ఫారెస్ట్ అధికారులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టింబర్ మర్చంట్ నాయకులు ప్రొద్దటూరి గోపికృష్ణ, నరేందర్ పటేల్, దీపక్ పటేల్, జీతు పటేల్, కిరణ్ కుమార్, కిషన్, ఫారెస్ట్ అధికారులు శ్రీనివాసరావు, ఫరీదుద్దీన్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ సిఎస్ఐ చర్చిలో ‘మినీ క్రిస్మస్ వేడుకలు’

**హుజూరాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** స్థానిక సిఎస్ఐ చర్చిలో సభ్యుల మధ్యలో మినీ క్రిస్మస్ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి రెవరెండ్ చంద్ర పలకల సతీష్ కుమార్ పాస్టర్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ పండుగ చేసుకోవడం జరిగింది. సి.ఎస్.ఐ సంగతులు అందరూ మహిళలు యువకులు సంఘ పెద్దలు ఉత్సాహ వంతులు చాలా ఘనంగా ప్రార్థనలు పాటలతో స్తుతులతో కోలాటాలతో చాలా ఘనంగా సిఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేశారు ఇక నెల రోజులు డిసెంబర్ 25 తారీఖున క్రిస్మస్ పండుగ జరుగుతుంది కాబట్టి నెల రోజుల ముందు క్రైస్తవులు మేరీ క్రిస్మస్ వేడుకలు చేసుకుంటారు స్టార్లతో లైట్లతో కాగడాలతో కోవత్తులతో



కోలాటాలతో పాటలతో చిన్ని బాలుడు అయినటువంటి ఏసుక్రీస్తు గురించి తెలుసుకొని ప్రార్థనలు చేసి సంతోషం వ్యక్తం చేశారు. కోలాటాలు వేసుకొని చిన్నలు, బాలలు పెద్దలు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి సెక్రటరీ సొల్లు బాబు, ట్రెజరర్ ఏ ప్రియాంక ఉమెన్స్ సెక్రటరీ ఎన్ పద్మ, యూత్ సెక్రెటరీ వై రోహన్ కుమార్, గూడ రవీందర్, సొల్లు మహేందర్, సొల్లు శ్రీనివాస్, సొల్లు సునీత, వేముల పుష్పలత, రాజేశ్వరి, ప్రియాంక ప్రణీత, స్రవంతి, ప్రేమలత మరియు వందలాది భక్తులు పాల్గొన్నారు.




మల్లాపూర్ మండలం మొగిలిపేట గోదావరి నదిలో ప్రమాదవశాత్తు కోరుట్ల కు చెందిన సాంబారి శ్యాంసుందర్ 45 అను వ్యక్తి గల్లంతు. మృతదేహం లభ్యం.



జగిత్యాల పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ ఉపాధ్యక్షులు గంగిపెల్లి నాగభూషణం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం మృతి. మృతికి నాయీ బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు, పలువురు సంతాపం తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

**లయన్ హనుమంత రావు**

**సికింద్రాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, అది హక్కుతోపాటు ప్రతి ఒక్కరి బాధ్యత కూడ అని గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లయన్ హనుమంతరావు అన్నారు. శనివారం గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించిన ఓటర్స్ ఎన్ రోల్ మెంట్, ఆధార్ తో లింకేజ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఓటర్ జాబితాలో తమ పేర్లు సరిచూసుకున్న ఓటర్లు, కరెక్షన్ కూడ చేసుకున్నారు. అలాగే 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కందిబండ నర్సింహారావు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.బి. కిరణ్ పట్నాయక్, సెక్రటరీ లయన్ కె.ఎస్.అశోక్ కుమార్, తలసిల రామకృష్ణ, లయన్ సుజాత, జీహెచ్ఎమ్సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గల్ఫ్ బాధితుల సమస్యల కోసం బిజెపి

**ధర్మపురి నవంబర్ 26 (ప్రజామంటలు):** గల్ఫ్ బాధిత సమస్యల పరిస్కారం కోసం కృషి చేయడం కోసమే బీజేపీ ఎన్నారై సెల్ పని చేస్తుందని గల్ఫ్ మరియు మిడిల్ ఈస్ట్(11 దేశాలు) కన్వీనర్, బిజెపి తెలంగాణ ఎన్నారై సెల్ కన్వీనర్ డా. పన్నీరు నరేంద్ర అన్నారు. గల్ఫ్ లో మోసపోయిన వారిని ఆదుకుంటున్నామని, మరణించిన వారికి సహాయం అధించడానికి బీజేపీ ఎన్నారై సెల్ పని చేస్తుందని అన్నారు. గల్ఫ్ లో ఎటువంటి ఇబ్బందులు ఉన్న బీజేపీ ఎన్ ఆరై సెల్ అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సేవా సమితి అధ్యక్షులు సుంకు మధు సూధన్, బీజేపీ జగిత్యాల జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కోరుట్ల మల్లికార్జున్, ఐబిసి మోర్చా బీర్పూర్ మండల అధ్యక్షులు సంతోష్, అంజి పాల్గొన్నారు.



## న్యాయవాదుల పోరాటానికి జే.ఎస్.ఆర్. మద్దతు



**హుస్నాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజులుగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు బీజేపీ హుస్నాబాద్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి, సబ్ కోర్టు ఏర్పాటుకు హుస్నాబాద్ భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలుపడం జరిగింది. న్యాయవాదుల పోరాటానికి బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి సంఘీభావం తెలిపి, సబ్ కోర్టు ఏర్పాటు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, పార్టీ పక్షాన కావాల్సిన పూర్తి మద్దతు, సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కోకన్వీనర్ జనగామ వేణు గోపాల్ రావు, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బ్లూ కలర్ డే



**సికింద్రాబాద్ నవంబర్ 26 ( ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం బ్లూ కలర్ డే ను సంబరంగా జరుపుకున్నారు. నర్సరీ, ఎల్.కే.జీ, యూకేజీ స్టూడెంట్స్ అందరూ బ్లూకలర్ దుస్తులు ధరించి, బ్లూ కలర్ కలిగిన వివిద రకాల ఆట వస్తువులతో బ్లూకలర్ డేను కేరింతల మధ్య నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలు చేస్తూ సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు. కరస్పాండెంట్ డా. మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ...పిల్లలలో రంగుల మధ్య వ్యత్యా సాలు, వాటి గుర్తింపు, సమానత్వ విలువలు తెలియ చేయడానికి బ్లూ కలర్ డే ను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది విజయ్, జ్యోతి, సంపూర్ణ, పుష్పలత, స్రవంతితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామర్స్ టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరణ



**కోరుట్ల టౌన్ నవంబర్ 26 (ప్రజామంటలు):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి కామర్స్ టాలెంట్ టెస్ట్ త్వరలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నీలి వాసవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆర్డీవో వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆర్డీవో వినోద్ కుమార్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వాసవి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో జిల్లా స్థాయి కామర్స్ టాలెంట్ టెస్ట్ ను వచ్చే నెల 15 న నిర్వహిస్తున్నట్లు, ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులని సూచించారు. ఈటెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు టెస్టులో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ సమన్వయ కర్త డా. బూర్ల నరేష్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. హరీష్ కుమార్, డా. సుప్రద దేవి, రాజి కుమార్, రాజశేఖర్, పూర్వ విద్యారుల సంఘం ప్రతినిధులు ప్రసాద్, చెట్పల్లి శంకర్, కటుకల రమేష్ లు పాల్గొన్నారు.

# జాతీయ రాజ్యాంగ దినోత్సవం

**ధర్మపురి నవంబర్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు అనంతుల లక్ష్మణ్,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావని.. ఎందరో మహాత్ములు, గొప్ప వ్యక్తుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న, స్వాతంత్ర్య భారతంగా అవతరించిందని,డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారు. అందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహనను పెంచడానికి రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నాం,రాజ్యాంగాన్ని మనం ఆమోదించుకుని నవంబరు 26కు 73 ఏళ్లు పూర్తి చేసుకున్నాం. వేల సంవత్సరాల నాగరికత కలిగిన భారతావనికి ఈ ఏడు దశాబ్దాలు పెద్ద విషయం కాదు కానీ, పరాయి పాలన నుంచి విముక్తి పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఎంతో గర్వ కారణమని మండల అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు గోడిశెల రవికుమార్, అసాదు సత్యం, గాదం సత్యం, సీనియర్ నాయకుడు ములుగురి రమేష్, మరియు కాళ్ల రాకేష్, మామిడి శేఖర్, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో చైర్పర్సన్

**హుస్నాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** మున్సిపల్ ఆధ్వర్యంలో ఆకుల రజిత వెంకన్న చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ లేదా జాతీయ న్యాయ దినోత్సవం లేదా జాతీయ రాజ్యాంగ దినోత్సవం అని కూడా అంటారని భారత రాజ్యాంగ దినోత్సవం గురించి 26 నవంబర్ స్వతంత్ర భారతదేశ చరిత్రలో దాని స్వంత ప్రాముఖ్యతను కలిగి ఉంది ఎందుకంటే 1949లో ఈ రోజున, భారత రాజ్యాంగం ఆమోదించబడింది మరియు ఇది 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చింది. అందువల్ల, ఒక కొత్త శకానికి నాంది పలికింది. రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని గుర్తించి మరియు ప్రముఖ విలువల గురించి ప్రజలను తెలియ చేయడానికి, నవంబర్ 26 ను 'రాజ్యాంగ దినోత్సవం' గా జరుపుకుంటారని ఇది ప్రాథమిక హక్కులు, నిర్దేశక సూత్రాలు మరియు పౌరుల విధులను కూడా వివరిస్తుంది. భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన లిఖిత రాజ్యాంగం. రాజ్యాంగాన్ని పూర్తి చేయడానికి దాదాపు 2 సంవత్సరాలు, 11 నెలలు మరియు 17 రోజులు పట్టింది. అందువల్ల, భారత రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గుర్తుగా నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారు. వివరిస్తూ, భారత రాజ్యాంగ ప్రవేశిక , భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తక, సామ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగ నిర్మించుకోవటానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను అంతస్తు (హెూదా) లోను, అవకాశములోనూ సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును జాతైక్యతను మరియు



అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతత్వాన్ని పెంపొందించుటకు సత్యనిస్తాపూర్వకముగా తీర్మానించుకొని 26 నవంబర్ 1949న మన రాజ్యాంగ పరిషత్ లో పరిగ్రహించి శాసనముగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో శ్రీమతి బొజు రమాదేవి, శ్రీమతి కోమటి స్వర్ణలత, శ్రీమతి వాల సుప్రజా నవీన్ రావు, వల్లపు రాజు కౌన్సిలర్లు, ఆకుల వెంకన్న మాజీ ఎంపీపీ, యండి. అయూబ్, శ్రీమతి బొల్లం శ్రీలత కో ఆప్షన్ సభ్యులు, పున్నసది,బొజు రవీందర్, రాజ మల్లయ్య కమిషనర్, నాగరాజు ఎస్సై, కృష్ణ ఆర్.ఐ., జాలిగాం శంకర్, భారతి మేడం, సృజన్, రవికుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి సమాన హక్కులు



**జనగామ నవంబర్ 26 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగం ప్రతి పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కలిగించిందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా అధికారుల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపకల్పన చేసిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగంలోని చట్టాలు, సూత్రాలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించడం జరిగిందని 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు ఆత్మాభిమానంతో సగర్వంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని అందరూ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో**

## న్యాయ విజ్ఞాన సదస్సు

**జగిత్యాల నవంబర్ 26 (ప్రజామంటలు):** "వరకట్న వ్యతిరేక దినోత్సవం" మరియు "జాతీయ న్యాయ దినోత్సవం అండ్ రాజ్యాంగ దినోత్సవం" సందర్భంగా మహిళా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థునులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జ్ నిహారిక హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి నిహారిక మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మంచి పరిపాలన కొరకు విధి విధానాలు రాజ్యాంగం ద్వారా రూపొందిం చుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని మతాలు, అన్ని కులాలు ఒక్కటేనని చెప్పేది ఒక్క రాజ్యాంగం మాత్రమేనని చెప్పారు. దేశంలో స్త్రీలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య వరకట్న వేధింపులని, వరకట్న%శీ% ఇవ్వడం తీసుకోవడం నేరమని తెలిపారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె చూచించారు. 1964 లోనే వరకట్న నిషేధ చట్టం తీసుకురావడం జరిగిందని చెప్పారు. మొదట సమాజంలో నుండి కాకుండా మన ఇంటి నుండే వరకట్న నిషేదం ప్రారంభంకావలని అలా చేసే విదంగా యువత ముందుకు రావాలని కోరారు. మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడే విదంగా ఎదిగినప్పుడు మేయింటెనెన్స్ కోసం భర్త సహాయం కోసం ఎదురు చూడకుండా వరకట్న వేధింపులు ఎదుర్కోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థునులు పాల్గొన్నారు.




## జనగామ జిల్లాను పచ్చదనంతో నింపాలి

**ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లాను పచ్చదనంతో నింపాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన హరితహారం పై జనగామ నియోజకవర్గం పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... జనగామ నియోజకవర్గంలో హైవే వెంబడి రోడ్లకు ఇబ్బందులు లేకుండా చెట్లను పెంచాలని అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు హరిత సైనికులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ట్రీ గార్డ్స్, ముళ్ళకంప, తదితర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటడం పెంచడంలో జనగామ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిల్పాలని ఎమ్మెల్యే అన్నారు. హైవేల వెంబడి మల్టీ లేయర్ ఏవెన్య ప్లాంటేషన్ చేయాలని చనిపోయిన మొక్కలచోట వెంటనే కొత్తవి నాటాలని అన్నారు. నాటిన మొక్కలను ఎలా సంరక్షించాలో ప్రాక్టికల్ గా పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే చూపించారు. గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శిలు ఇతర సిబ్బంది వారం రోజులు ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని మొక్కల సంరక్షణ వాటి ప్రాముఖ్యతకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నాటిన మొక్కలను తాను స్వయంగా పరిశీలిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రోడ్లకు ఇరువైపులా మార్కింగ్ చేసి 6 ఫీట్ల పైబడిన, రావి, వేప, తదితర చెట్లు నాటాలని, ఈజీఎస్ పనులు, జంగల్ కటింగ్ క్లియరెన్స్, సాసరింగ్, వాటరింగ్, బయో ఫినిషింగ్, చేయాలన్నారు ఎట్టి పరిస్థితుల్లో జనగామ జిల్లాను పచ్చదనంతో నింపాలని అందుకు అందరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక పథకాలు నిర్వహిస్తుందని, పంచాయతీరాజ్ చట్టం పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను నివేదిక పరిశీలిస్తానని అందుకు ఎలాంటి డివియేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్లాంటేషన్ మొక్కలను సంరక్షించాలని ఆయన అన్నారు. జనగామ - సిద్దిపేట రోడ్డులో మొక్కలు సంరక్షించాలని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో సానిటేషన్, పిపిపీలు, బిపిపీలు, వైకుంఠధామాలు, సగ్రిగేషన్ షేడ్స్, ఈజీఎస్ పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి గ్రామాల పరిశుభ్రతకు అందరూ క్షేత్రస్థాయిలో విధిగా పర్యటనలు చేయాలని ఎంపీడీ వోలను, పంచాయతీ కార్యదర్శులను, అదనపు కలెక్టర్ ఆదేశించారు.





హుజురాబాద్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఇతర నాయకులు

## హుజూరాబాద్ మున్సిపాలిటి పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం




**హుజూరాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** శనివారం హుజురాబాద్ పురపాలక సంఘములోని కౌన్సిల్ సమావేశ మందిరము నందు పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక అధ్యక్షతన సాధారణ సమావేశమును నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు మొత్తం (86) అంశములను ప్రస్తావించగా, (81) అంశములకు పాలకవర్గము ఆమోదము తెలిపినారు. అందులో పట్టణ ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే బావుల వద్ద మోటార్లు చెడిపోయిన వాటిని రిపేరు చేయించుటకు, రూ. 1.00 లక్షతో కోర్టు ముందు మురికి కాలువ నిర్మాణము చేపట్టుటకు, రూ. 1.00 లక్షతో వివిధ ప్రాంతాలలో నూతనముగా నిర్మాణము చేసిన మురికి కాలువల పై చాంబర్లు ఏర్పాటు చేయుటకు, రూ. 32.00 లక్షల పట్టణ ప్రగతి నిధులతో నూతనముగా జెసిబి కొనుగోలు చేయుటకు, రూ. 5.00 లక్షల పట్టణ ప్రగతి నిధులతో స్థానిక హనుమాన్ గుడి వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణము చేయుటకు, రూ. 1.00 లక్షతో స్థానిక పోచమ్మ గుడి వద్ద గల పెద్ద చెట్టు చుట్టూ గద్దె నిర్మాణము మరియు గుడికి సున్నము వేయించుటకు, రూ. 2.00 లక్షలతో స్థానిక 13వ %ం% 24వ వార్డులలోని స్మశాన వాటిక నందు బోరు వేసి, మోటారు ఏర్పాటు చేయుటకు, పారిశుద్ధ్య నిర్వహణలో చెత్త సేకరణకు వినియోగించే చెత్త డబ్బాలు చెడిపోయినందున రూ. 1,44,000 లతో చెత్త డబ్బాలు కొనుగోలు చేయుటకు మరియు రూ. 1,75,000 లతో పారిశుద్ధ నిర్వహణకు సున్నం మరియు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయుటకు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపినారు. ఇట్టి కార్యక్రమము నందు వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ ఎస్. సమ్మయ్య, కౌన్సిలర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ హక్కుల సాధనకు పాదయాత్ర



**జమ్మికుంట నవంబర్ 26 (ప్రజామంటలు):** యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకుల రాములు యాదవ్ నాయకత్వంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటుకై 33 జిల్లాల్లో పాదయాత్ర చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా రేపు కరీం నగర్‌లోకి ప్రవేశించడం జరుగుతుంది. కాబట్టి హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు రత్నాకర్ యాదవ్ గారు మాట్లాడుతూ రానున్న రోజులలో యాదవులు పార్టీలకు అతీతంగా ఐక్యతతో ఉండి మన హక్కులను సాధించుకోవాలని, అలాగే యాదవ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగినది. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంపత్ యాదవ్ జమ్మికుంట మండల అధ్యక్షుడు ఓదెలు యాదవ్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు నరిగే రవీందర్, ఇల్లందకుంట అధ్యక్షులు సతీష్ యదవ్ పాల్గొనడం జరిగింది.

## టిడబల్యూజేఎఫ్ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర



**హైదరాబాద్ నవంబర్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభల కరపత్రాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ హరి సింగ్ నాయక్, కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీలతో కలిసి విడుదల చేశారు. భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో శనివారం జరిగిన "దిశ" సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన సందర్భంలో రవిచంద్ర ఈ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా టిడబల్యూజేఎఫ్ నాయకులు రాళ్లబండి కృష్ణమూర్తి, పోలిశెట్టి రమేష్, బాపట్ల మురళి తదితరులు ఉన్నారు. ఈనెల 27వ తేదీ ఆదివారం టిడబల్యూజేఎఫ్ మహాసభలు హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యల నాయకత్వాన జరుగుతాయి.

## ఎంపీపీ మాలోత్ లక్ష్మీ బీలు నాయక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అక్కన్నపేట నవంబర్ 26 (ప్రజామంటలు):** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కన్నపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాలోత్ లక్ష్మీ బీలు నాయక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుని సేవలు గుర్తుచేస్తూ కొన్ని ఆడిన ఎంపీపీ గారు అంబేద్కర్ గారు భారతజాతి కోసం పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక రకాలైన విషయాలను రాజ్యాంగంలో పొందుపరిచి రాజకీయంలో మరియు సమాజానికి దోహదపడే అనేక విషయాలను జాతి కోసం జాతి నిర్మాణం కోసం కృషి చేసినారని కొనియాడారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంఈఓ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి మాలోత్ బిలు నాయక్ అక్కన్నపేట స్థానిక ఎంపీటీసీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు మల్లంపల్లి ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, గుడాటిపల్లి ఎంపీటీసీ బైరి రవీందర్ కేశవాపూర్ ఎంపీటీసీ గంగాధరి సుగుణ రాజయ్య, గొల్ల కుంట సర్పంచ్ కాశ బోయిన యాదయ్య దుబ్బ తండా సర్పంచ్ మాలోత్ రాజు నాయక్, పాల్గొన్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాతల యాదగిరికి బియ్యం అందజేసిన ఆలేటి కల్పలత



**జనగామ నవంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ ప్రాంతంలో వాతల యాదగిరి దివ్యాంగుల కుటుంబాన్ని సందర్శించి స్థితిగతులను జనగామ అమ్మ ఫౌండేషన్ అభ్యర్థనను సోషల్ మీడియాలో తెలుసుకొని 25 కిలోల బియ్యం నిత్యవసర అందించి కుటుంబానికి ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చి అండగా శ్రీ కల్ప సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఆలేటి కల్పలత నిలబడ్డారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ.... ఇంకా దాతలు ఇంటికి కావలసిన రేకులు సిమెంటు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర నాయకులు మేకల సమ్మయ్య, జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి వంగ భీమ్ రాజు, బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com